నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 31, మార్చి 2026 16 పేజీలు






2వ పేజీలో..

# ఏప్రిల్ ఒకటి నుండి ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 30

ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్ళ నిర్వహణ విషయమై ఇదివరకే జిల్లా అధికారులు, వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు .అందువల్ల జిల్లా అధికారులందరూ ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ళ నిర్వహణకు సంసిద్ధం కావాలని ఆయన కోరారు.

- వార్డు సమస్యల చర్చ లేకుండానే ముగింపు
- గత బడ్జెట్ పనుల సమీక్షకు నోచుకోని పాలకవర్గం
- రూ.107.30 కోట్లతో సూర్యాపేట బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం
- ఈ బడ్జెట్ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి..
- బిఆర్ఎస్ కౌన్సిలర్లు
- ఆదాయ అభివృద్ధి పెంపుతోనే పట్టణాభివృద్ధి సాధ్యం
- మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత



2 లో..

# ప్రజలను మభ్య పెట్టేందుకు.. గారడీ బడ్జెట్

## ఎజెండా కోసమే జనరల్ బాడీ సమావేశం

**సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త :** సూర్యాపేట మున్సిపాలిటీ 2026, 27 ఆర్థిక సంవత్సరానికి రూ.107.30 కోట్ల అంచనా బడ్జెట్‌ను సోమవారం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. నూతన పాలక మండలి ఏర్పడ్డాక జరిగిన తొలి బడ్జెట్ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అధ్యక్షత వహించారు. అభివృద్ధికి అందరూ సహకరించాలి, ఆదాయ వనరుల పెంపుతోనే పట్టణాభివృద్ధి సాధ్యం అని ఆమె పిలుపునిచ్చారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ సమావేశం ముగిసేసరికి కొందరు కౌన్సిలర్ల వెనుక ఉన్న అసంతృప్తి బయటపడింది.



బడ్జెట్ పేరుతో బోగస్ సమావేశం నిర్వహించారని, ప్రజా సమస్యలకు చోటే లేకుండా ముగించేశారని కౌన్సిలర్లు బహిరంగంగానే మండిపడ్డారు. చైర్‌పర్సన్ ప్రకటించిన లెక్కల ప్రకారం మున్సిపాలిటీకి ఇంటి పన్నుల ద్వారా రూ.17.75 కోట్లు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ.6 కోట్లు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ.15.68

# బియ్యం పంపిణీకి సన్నద్ధం



- మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ
- రేషన్ షాపులకు చేరిన బియ్యం
- ఏప్రిల్ 1 నుంచి పంపిణీ ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఎండలు మండుతున్నాయి. ప్రస్తుతము ఉష్ణో గ్రతలు 41 డిగ్రీల సెల్సియస్ కు చేరాయి. ఉదయం 10 గంటలు అవ్వగానే సూర్యుడు సుర్రుమంటున్నాడు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత తగ్గటం లేదు. మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు సైతం మానుకుంటున్నారు. విధి నిర్వహణ నిమిత్తం కార్యాలయాలకు వెళ్లిన

2వ పేజీలో..






- తీరని భూ సమస్యలు
- పేరుకుపోతున్న ఆర్జీలు
- చేతులెత్తేస్తున్న అధికారులు
- నో సొల్యూషన్.. ఓన్లీ రిజెక్ట్" పై ప్రజల ఆగ్రహం

# తొలగని ప్రతిష్టంభన..



2 లో..

యాదాద్రి భువనగిరి, బ్యూరో (ప్రభాతవార్త)

యాదాద్రి భువనగిరి జిల్లాలో భూ సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతూ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గ్రామస్థాయిలోనే పరిష్కారం కావాల్సిన సమస్యలు మండల, జిల్లా స్థాయికి చేరుకోవడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెవిన్యూ శాఖలో సమన్వయ లోపం, డిజిటల్ రికార్డుల్లో గందరగోళం, సర్వే వ్యవస్థలో జాప్యం వంటి కారణాలతో వేలాది ఫిర్యాదులు పెండింగ్‌లోనే నిలిచిపోతున్నాయి.

**రోజురోజుకు పెరుగుతున్న ఆర్జీల సంఖ్య...**

జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు భారీ సంఖ్యలో ఆర్జీలు నమోదవుతున్నప్పటికీ, వాటి పరిష్కారం మాత్రం మందగమనంలో కొనసాగుతోంది. ఒకసారి ఫిర్యాదు చేసిన సమస్యలు నెలల తరబడి పరిష్కారం కాకపోవడంతో ప్రజలు




## ప్రజలను మభ్యపెట్టిందికే అంకెల గారడీ బడ్జెట్

### మొదటి పేజీ తరువాయి..

కోట్లు, నాన్‌ట్యాక్స్ ఆదాయం (అద్దెలు) రూ.2.04 కోట్లు, పరిశుభ్రత విభాగం రూ.1.11 కోట్లు, ఇంజినీరింగ్ విభాగం రూ.3.30 కోట్లు ఆదాయం రానుంది. డిపాజిట్లు, రుణాల రూపంలో రూ.110 కోట్లు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్లాన్ గ్రాంట్ రూ.24.60 కోట్లు, నాన్‌ప్లాన్ గ్రాంట్ రూ.6.20 కోట్లు కలిపి మొత్తం రూ.107.30 కోట్ల బడ్జెట్ రూపొందించామని తెలిపారు. ఖర్చుల్లో సిబ్బంది వేతనాలకు రూ.14.20 కోట్లు, పారిశుధ్య నిర్వహణకు రూ.5.22 కోట్లు, విద్యుత్ చార్జీలకు రూ.3.44 కోట్లు, గ్రీన్ బడ్జెట్‌కు రూ.4.59 కోట్లు, ఇంజినీరింగ్ నిర్వహణకు రూ.4.45 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.4.45 కోట్లు, ప్రజా సౌకర్యాలకు రూ.65.73 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. జనరల్ బాడీ సమావేశం పేరుతో ఎజెండా ఆమోదానికే పరిమితమై, కౌన్సిలర్లను కేవలం సంతకాల కోసం పిలిచినట్లు వ్యవహరించారని పలువురు కౌన్సిలర్లు బహిరంగంగానే చెప్పున్నారు. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మురుగు కాలువల దుస్థితి, తాగునీటి ఎద్దడి, దోమల బెడద, వీధి దీపాలు లేని వీధుల దురవస్థ వంటి కనీస సమస్యలపై ఒక్క మాట కూడా చర్చకు రాకపోవడం విస్మయం కలిగించింది.

**లక్ష్యం మరిచిన పాలకవర్గం :**

సాధారణంగా బడ్జెట్ సమావేశాలు పట్టణ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే కీలక వేదికలుగా ఉండాలి. ప్రతి వార్డులోని ప్రధాన సమస్యలు, నిత్యావసర సేవల లోపాలు, అభివృద్ధి పనుల ప్రాధాన్యతా క్రమం వంటి అంశాలపై చర్చ జరగాలి. మురుగు కాలువల నిర్వహణ, తాగునీటి సరఫరా లోపాలు, దోమల నివారణ చర్యలు, వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక సమస్యలకు బడ్జెట్‌లో పెట్టినప్పుడు ఆ విషయాలను సభ్యులందరికీ అర్థమయ్యే రీతిలో తెలియపరచాలి. ప్రతి వార్డుకు కేటాయించే నిధులు, ఆ నిధులతో చేపట్టే పనుల వివరాలు ఈ సమావేశంలో ఊసే లేదు. గత ఏడాది బడ్జెట్‌లో ఆమోదించిన పనులు ఎంతవరకు పూర్తయ్యాయన్న దానిపై సమీక్షకు నోచుకోలేదు. పట్టణంలోని వరద ప్రాంతాలలో కాలువలు, కల్వర్టుల నిర్మాణం, పట్టణ సౌందర్యీకరణ, పారిశుధ్య చర్యలు, రోడ్ల అభివృద్ధి, పార్కుల ఏర్పాటు వంటి అంశాలు ఆ మీటింగ్ హాల్ గుమ్మం కూడా తొక్కలే. ప్రజల ఫిర్యాదులు, సూచనలు బడ్జెట్ రూపకల్పనలో పొందు పరిచారా..! లెక్కలు మాత్రమే పెంచారా అనేది అధికారులకే తెలియాలి. ఎజెండా చదివి వినిపించడం, మొక్కుబడిగా ఆమోదం తెలపడంతోనే సరిపెట్టారు.

**మున్సిపల్ బడ్జెట్ కేవలం అంకెల గారడి :**

సమావేశం అనంతరం బయటికి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ చాలా ఎక్కువగా చూపించారని, ప్రజలను మభ్యపెట్టేం దుకే బడ్జెట్ రూపొందించారన్నారు. ప్రస్తుతం సూర్యాపేట మున్సిపాలిటీకి ఎమ్మెల్యే, ఎంపీ ఫండ్ కూడా రావట్లేదని గుర్తు చేశారు. ప్రజలకు వాస్తవ రూపం చూపించాల్సిన ఈ ప్రజా ప్రభు త్వం, అంకెల గారడితో బడ్జెట్ భారీగా పెంచా రన్నారు. బడ్జెట్ విషయంలో టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సభలోఅధికారులనునిలదీసినట్లు తెలిపారు.

**మున్సిపల్ సమావేశానికి మీడియా 'నో ఎంట్రీ'**

సూర్యాపేట మున్సిపల్ సమావేశాలకు మీడియాను అనుమతించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు అయితపోయిన రాంబాబు గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య జరిగే చర్చలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉన్నప్పటికీ మీడియాను దూరం పెట్టడం అనైతికమని అన్నారు. సమావేశాల్లో ఏమి జరుగుతుందో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాదేనని స్పష్టం చేశారు. అధికారులే తమకు అనుకూలంగా ఫోటోలు, వీడియోలు విడుదల చేయడం సరైన పద్ధతి కాదని ప్రశ్నించారు. అసెంబ్లీలో చర్చలు లైవ్ ఇస్తుండగా మున్సిపల్ స్థాయిలో ఆంక్షలు విధించడం ఆశ్చర్యకరమన్నారు. గత ప్రభుత్వంలో అవలంభించిన విధానాలనే ప్రజా ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాపై ఆంక్షలు విధించడాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే విధంగా వ్యవహరించి చివరికి అధికారానికి దూరమైందని గుర్తుచేశారు.

గతంలో మున్సిపల్ మండలి సమావేశాలకు మీడియాను అనుమతించవద్దని తీసుకొచ్చిన పాత ప్రభుత్వ ఉత్తర్వును కొనసాగిం చడం దుర్మార్గ చర్యగా విమర్శించారు. నాలుగు గోడల మధ్య సమావేశాలు నిర్వహిస్తే ప్రజాసమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. సభ్యుల ప్రవర్తన, ప్రజా సమస్యలపై లేవనెత్తిన ప్రశ్నలు, వాటికి అధికార పార్టీ స్పందన ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన విషయాలేనని అన్నారు. ఈ సమాచారాన్ని ప్రజలకు చేరవేయగలిగేది కేవలం మీడియానేనని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపల్ సమావేశాలకు మీడియాను అనుమతించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తొలగని ప్రతిష్టంభన..

### మొదటి పేజీ తరువాయి..

మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సి వస్తోంది. చిన్నపాటి సమస్యలకే కలెక్టరేట్ మెట్లు ఎక్కాల్సి రావడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమంలో భూభారతి సంబంధిత ఫిర్యాదులే అధికంగా నమోదవుతున్నాయి. డిజిటల్ రికార్డుల్లో లోపాలు రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. పాస్‌బుక్స్‌లో పేర్ల పొరపాట్లు, సర్వే నంబర్ల గందరగోళం, భూమి విస్తీర్ణంలో తేడాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పాత పహాణీలు, అడంగల్ రికార్డులు ఒకలా ఉండగా, డిజిటల్ రికార్డుల్లో మరోలా నమోదు కావడం వల్ల భూమి యాజమాన్యంపై అనిశ్చితి నెలకొంటోంది. సర్వే వ్యవస్థలో జాప్యం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తోంది. సర్వేయర్ల కొరత, ఫీల్డ్ స్థాయిలో నిరక్ష్యంల్ల కారణంగా భూమి సర్వేలు ఆలస్యమవుతున్నాయి. ఒక సర్వే పూర్తి కావడానికి నెలల తరబడి సమయం పడుతోంది. భూముల సరిహద్దులు ఖరారు కాకపోవడంతో సాగు పనులు కూడా ప్రభావితమవుతున్నాయి. ఇదిలా ఉండగా, పెండింగ్ కేసులను తగ్గించేందుకు కొంతమంది అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించకుండా ఫైళ్లను 'రిజెక్ట్' చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్యను పరిష్కరించకుండా తిరస్కరించడం వల్ల బాధితులు మళ్లీ మొదటి దశ నుంచి ప్రక్రియ ప్రారంభించాల్సి వస్తోంది. "నో సొల్యూషన్.. ఓన్లీ రిజెక్ట్" విధానం అమలవుతోందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం..**

భూమి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. యాజమాన్యం స్పష్టంగా లేకపోవడంతో బ్యాంకులు పంట రుణాలు మంజూరు చేయడంలో వెనుకంజ వేస్తున్నాయి. పాస్‌బుక్ సమస్యల కారణంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పంట బీమా, పెట్టుబడి సాయం వంటి పథకాలు కూడా నిలిచిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించినప్పటికీ, వాటి పరిష్కారంలో సమయపాలన లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. కలెక్టరేట్‌లో ఫిర్యాదు ఇచ్చిన తర్వాత కూడా తిరిగి మండల స్థాయిలోనే ఫాలోఅప్ చేయాల్సి రావడం ప్రజలకు అదనపు భారం అవుతోంది. భూ వివాదాలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. వారసత్వ హక్కుల విషయంలో తలెత్తుతున్న సమస్యలు కొన్నిచోట్ల గొడవలు, పోలీస్ కేసుల వరకు వెళ్లడం గమనార్హం. గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 82,672 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు సమాచారం. ఇందులో భువనగిరి డివిజన్‌లో 49,064 ఎకరాలు, చౌటుప్పల్ డివిజన్‌లో 33,608 ఎకరాలు ఉన్నాయి. అసైన్డ్ భూముల కింద 32,466 ఎకరాలు పంపిణీ చేసినప్పటికీ, వాటి వినియోగంపై స్పష్టత లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజా అవసరాల కోసం సుమారు 11,255 ఎకరాలు కేటాయించినప్పటికీ, వాటి వినియోగంపై స్పష్టమైన సమాచారం లేకపోవడం గమనార్హం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. డాటా కరెక్షన్ కోసం వేలాది మంది రైతులు భూభారతి పోర్టల్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. మండలాల వారీగా ప్రత్యేక భూ సమస్యల పరిష్కార శిబిరాలు నిర్వహించడం, డిజిటల్ రికార్డులను పాత రికార్డులతో సరిపోల్చి లోపాలను సరిదిద్దడం అత్యవసరం. సర్వే సిబ్బందిని పెంచి వేగవంతంగా సర్వేలు పూర్తి చేయాలి. ప్రతి ఫిర్యాదుకు సమయపాలనతో పరిష్కారం అందించే విధానాన్ని అమలు చేయాలని, నిరక్ష్యంల్ల చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో భూ సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని స్పష్టమవుతోంది. రైతులు, సాధారణ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి తలెత్తే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బియ్యం పంపిణీకి సన్నద్ధం

### మొదటి పేజీ తరువాయి..

ఉద్యోగులు కార్యాలయాల్లోనే విధుల నిర్వహణలో మునిగి తేలుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాతే ఇంటి ముఖం పడుతున్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీకి ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఏప్రిల్, మే, జూన్ మసాలాకు సంబంధించి బియ్యాన్ని ఒకేసారి అందించ నున్నారు. ఈ మేరకు గ్రామాల్లో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏప్రిల్ నెల పూర్తిగా బియ్యం పంపిణీ చేసేందుకు చౌక ధరల దుకాణాల డీలర్లు సిద్ధమవుతున్నారు. ఒక నెల బియ్యం ఇవ్వడానికి 15 రోజులు సమయం తీసుకుంటున్నారు. ప్రస్తుతం మూడు నెలల బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా ఏప్రిల్ 1న ప్రారంభించి 30వ తేదీ వరకు ఇవ్వనున్నారు. మూడు మాసాలకు సంబంధించి ఒక్కో యూనిట్ కు 18 కిలోల చొప్పున బియ్యం ఇవ్వనున్నారు. బియ్యము ఇప్పటికే గోడౌన్స్ నుండి చౌక ధరల దుకాణాలకు చేరాయి. మూడు నెలలకు సంబంధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 66,826.389 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించారు. మామూలుగా నెలకు 22 వేల మెట్టుకు టన్నులు కేటాయిస్తారు. ఉమ్మడి జిల్లాలో 11,60,795 రేషన్ కార్డులు ఉండగా 35,09,917 యూనిట్ లో ఉన్నాయి. ఒక్కొక్క యూనిట్కు నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వనున్నారు. సూర్యాపేట జిల్లాలో 3,70,147 రేషన్ కార్డులు ఉండగా 10,23, 982 యూనిట్లు ఉన్నాయి. 20,515. 416 మెట్రిక్ టన్నుల బియ్యం మూడు నెలల నిమిత్తం కేటాయించారు. నల్గొండ జిల్లాలో 5,39,864 రేషన్ కార్డులు ఉన్నాయి. 16,41,192 యూనిట్స్ కేటాయించారు. 31,279.938 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,50,784 కార్డులు ఉండగా 7,91,142 యూనిట్లు కేటాయించారు. 15,031.035 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించడం జరిగింది. ఇది ఇలా ఉండగా నూతన రేషన్ కార్డులు, యూనిట్ల చేర్పు ప్రక్రియ నిరంతరము కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కార్డులు యూనిట్ల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో కొత్త కార్డులు పొందేవారు బియ్యం తీసుకునేందుకు జూలై నెల వరకు ఆగక తప్పదు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన అనంతరం రేషన్ కార్డుల సంఖ్య పెరిగింది. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం పేర్కొనడంతో అర్హులంతా రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకొని పొందుతున్నారు. ఈ క్రమంలోనే యూనిట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. సన్న బియ్యం వినియోగం కూడా అధికమైంది. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తుండడంతో కొత్తగా రేషన్ కార్డులు పొందినవారు కొంత సమయం వేచి చూడక తప్పడం లేదు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించింది. దొడ్డు బియ్యం సరఫరా చేసినప్పుడు తప్పుదారి పట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దొడ్డు బియ్యాన్ని రద్దుచేసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది రాష్ట్ర ప్రభుత్వం. సన్న బియ్యం మాత్రం ప్రతి ఒక్కరూ వినియోగించు కోవడంతో ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నం కావడం లేదు.

## ఏప్రిల్ ఒకటి నుండి ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలి

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఏప్రిల్ 2న గ్రామసభలు నిర్వహించాలని, అలాగే మున్సిపాలిటీలలో మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనల ప్రకారం గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని చెప్పారు. ఇదివరకు ఆదేశించినట్లు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో చదివి వినిపించాలని, గ్రామసభల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఫోటోలు, వీడియోలతో ప్రజెంటేషన్ ఇవ్వాలని, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేయాలి. ప్రజా పాలన పరిధిలోకి రాని పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ఉదాహరణకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులు పొందిన ఉపకార వేతనాల లబ్ధి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి, 6 గ్యారంటీ ల ద్వారా పొందిన లబ్ధి అలాగే ధరణి కింద తిరుమలగిరి సాగర్ మండలాన్ని, భూభారతి కింద దేవరకొండ మండలంలో తీసుకున్న పైలెట్ ప్రాజెక్టును, కనగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద సోలార్ రూఫ్ టాప్ ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సైతం ప్రజలకు తెలియజేయాలని, అందువల్ల గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా వారీగా రూపొందించి వెంటనే సిపిఓ కు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ వేస్ట్ నిర్వహణ వివరాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి పెండెన్సీ ని తగ్గించాలన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైన దృష్ట్యా రానున్న రెండున్నర నెలలు అత్యంత కీలకమని, అలాగే జూన్ వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, జనగణన, ధాన్యం కొనుగోలు, వంటి ముఖ్యమైన పథకాలను అమలు చేయాల్సి ఉందని, జిల్లా అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అత్యవసరమైతే తప్ప, ఎవరికి సెలవులు ఉండవని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాలలో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో ఖాళీగా ఉండరాదని, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువు మధ్యలో నిలిపి పెళ్లిళ్ల వైపు వెళ్లకుండా ప్రోత్సహించాలని చెప్పారు. అన్ని శాఖలలో పెండింగ్లో ఉన్న ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. అనంతరం మార్కెటింగ్ శాఖ ద్వారా 2025 2026రబీ ధాన్యం కొనుగోలుపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణికి మొత్తం 126 ఫిర్యాదులు రాగా, రెవెన్యూ శాఖకు 69, ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, చండూర్ ఆర్డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులుహాజరయ్యారు.

# వేసవిలో విద్యార్థులకు చల్లని ఉపశమనం...మజ్జిగ పంపిణీ ప్రారంభం

**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**
వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపశమనం కల్పించేందుకు ఆపాఠశాలకు చెందిన 2007 08 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న నర్సింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పాఠశాలలో ఉచిత మజ్జిగ పంపిణీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన 200708 పదో బ్యాచ్ ను అభినందించారు. అలాగే పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎండ తీవ్రతలు అధికంగా ఉండడంతో విద్యార్థులు ఎండ దెబ్బకు గురి కాకుండా ఉండేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఏప్రిల్ 23 పాఠశాల చివరి పనిదినం వరకు పాఠశాల పనిదినాల్లో విద్యార్థులకు ఉచితంగా మజ్జిగను అందించనున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రమాదేవి, పూర్వ విద్యార్థులు అనిల్, సాయి ప్రభాకర్, శివ, శేఖర్, ఉపాధ్యాయులు మసరం శ్రీనివాసులు, మందుగుల అండాలు, పనకంటి వెంకట్ రావు, అఫ్జల్ షరీఫ్, ఉప్పల పద్మ, గుత్తా రాంరెడ్డి, నల్ల వెంకట్ రమణ, జిల్లోజ్ వెంకటేశ్వర్లు, ఎలుగు నరసింహా, ప్రణయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్



**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరెగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ అన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన ఆరూరి పుష్పలత ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వద్ద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 60వేలు విలువైన చెక్కును మంజూరు చేయించారు. ఈచెక్కును ఆయన లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేసి మాట్లాడారు. ఆర్థిక పరిస్థితులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించు కోలేని ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం భరోసా అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు నందిపాటి శ్రీనివాస్, ఆరూరి రాములు, నాగంపల్లి కిశోర్, ఆరూరి శ్రీనివాస్, మురాల శేఖర్, బెంబిరి శ్రీను, మోకిడి నర్సింహ, సాపిడి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**
ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, వెలిమినేడు, పెద్దకాపర్తి, ఎలికట్టె గ్రామాల్లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాటాడారు. దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ప్రజానాట్యమండలి కళ కల కోసం కాదు ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకాలను పోరాటమనే ఆయుధంగా మలచుకుని ప్రజల్లో చైతన్యం నింపుతోందని పేర్కొన్నారు. సమాజంలో మార్పు, పురోగమన చైతన్యానికి ముఖ్య సాధనమని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో గ్రామీణ జానపద కళలు క్షీణిస్తున్నాయని, మానవ సంబంధాలు మరియు సాంప్రదాయ జీవన విధానాలు మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని సొంతం చేసుకున్న నల్లగొండ జిల్లా ఈమహాసభల ద్వారా సంస్కృతిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 6, 7 తేదీల్లో నల్లగొండ పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరుగనున్న ఈ మహాసభకు అభ్యుదయవాదులు, మేధావులు, ప్రజలు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి చిట్యాల మండల కార్యదర్శి జిట్ట స్వామి, మండల కమిటీ సభ్యులు ఈరమళ్ల మణెమ్మ, రుద్రారపు పార్వతమ్మ, ముదిగొండ లలిత, లక్ష్మమ్మ, మేడి అరుణ, సునీత, ఒరుగంటి యమున, కళాకారులు ఒరుగంటి లక్ష్మమ్మ, మమత, లావణ్య, చర్లపల్లి మంజుల, ఒరుగంటి యశోద తదితరులు పాల్గొన్నారు.



## పరిశోధనా రంగంపై దృష్టి సారించండి

### ఎంజి యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు డా. నరేందర్ రెడ్డి

**నల్గొండ టౌన్ మార్చి 30, ప్రభాతవార్త:** అధ్యాపకులు పరిశోధనా రంగంపై దృష్టి సారించాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా. నరేందర్ రెడ్డి సూచించారు. సోమవారం నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల అకాడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత విద్యా సంస్థలకు న్యాక్ గుర్తింపులో పరిశోధనలది కీలక స్థానం అని అందుకే అధ్యాపకులు పరిశోధనల్లో నిమగ్నం కావాలని అన్నారు. కళాశాల స్థాయిలో రీసెర్చ్ కమిటీని ఏర్పాటు చేసి స్కోపస్, పీర్ రివ్యూడ్ పత్రికల్లో ప్రతి అధ్యాపకుడు కనీసం ప్రతి విద్యా సంవత్సరానికి రెండు ఆర్టికల్స్ అయినా ప్రచురించాలని సూచించారు. అలాగే రీసెర్చ్ ప్రాజెక్ట్ లు కూడా చేయాలని ఇందుకోసం ఆర్థికశాఖ అనుమతి తీసుకొని కళాశాల నిధుల నుంచి ప్రత్యేక గ్రాంటును మంజూరు చేయాలని అన్నారు. పుస్తక ప్రచురణ చేసే అధ్యాపకులకు కూడా కళాశాల నుంచి ఏమైనా నిధులు మంజూరు చేసే అవకాశం ఉందేమో ఆలోచించాలని అన్నారు. జాతీయ సదస్సుల నిర్వహణ మీద కూడా దృష్టి పెట్టాలని అన్నారు. వీటి నిర్వహణకు పలు సంస్థలు ఆర్థిక సహకారం చేసేందుకు ముందుకు వస్తాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. బోధన, మూల్యాంకనం సమర్థవంతంగా చేయాలని అన్నారు. విద్యార్థులను కూడా పరిశోధన వైపు అడుగులు వేసేలా ప్రోత్సాహించాలని వారిలో పరిశోధనా కాంక్షను రగిలించాలని అన్నారు. ఈ అకాడమిక్ కౌన్సిల్ సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరంలో అమలు పరిచే పలు తీర్మానాలు చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. కళాశాలలో ప్రతి నిర్ణయం ప్రభుత్వ మార్గదర్శకాలు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉత్తర్వుల మేరకు ఉంటుందని తెలిపారు. కౌన్సిల్ సూచించిన ప్రతి అంశం మళ్ళీ వివిధ కమిటీలు వేసి వారి నిర్ణయం మేరకు అమలు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సర్జన్ డా. ఎ. పుల్లారావు, కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, అంతర్గత నాణ్యతా ప్రమాణాల సమన్వయకర్త డా. పరంగి రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అంతటి శ్రీనివాసులు, అకాడమిక్ బ్రాంచ్ సభ్యులు డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, డా. జె. నాగరాజు, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్లండి శ్రీధర్ వివిధ విభాగాల అధ్యక్షులు డా. ఎ. మల్లేశం, డా. జ్యోత్స్న, శివరాణి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళా మృతి

**పెద్దవూర మార్చి 30 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామం లో గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గేమ్య నాయక్ తండాకు చెందిన వద్యా తార ( 48 )సంవత్సరాలు. ఆమె 18 సంవత్సరాల క్రితం తన భర్తతో విడాకులు తీసుకొని తన తల్లి తో పాటు గేమ్య నాయక్ తండాలో, ఊట్లపల్లి గ్రామానికి చెందిన బొజ్జ బుజ్జమ్మ ఇంటి వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. 29వ తేదీ రాత్రి తార ఊట్లపల్లి గ్రామంలోని ఒక ఫంక్షన్ వద్దకు వెళ్లి అక్కడ కొద్దిగా మద్యం సేవించి అనంతరం రాత్రి 9:30 గంటల సమయంలో ఊట్లపల్లి గ్రామంలో గజ్జల లింగారెడ్డి ఇంటి సమీపంలో గల రోడ్డుపై పడుకుంది. రాత్రి సమయంలో ఏదో గుర్తుతెలియని వాహనం సదరు తారాను ఢీకొట్టగా ఆమె తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే చనిపోయినదని తెలిపారు ఇట్టి విషయం ఊట్లపల్లి గ్రామ సర్పంచ్ ద్వారా మృతురాలి అన్న మంగులాల్ తెలుసుకొని, మృతురాలు శవాన్ని నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినారు. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

**గుర్రంపోడు,మార్చి 30, ప్రభాతవార్త :**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో సోమవారం ఓ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని తానేదార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం, గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వద్దపల్లి అంజిరెడ్డి (23) తన ద్విచక్ర వాహనంపై పనుల నిమిత్తం గుర్రంపో డుకు వచ్చాడు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో, దేవరకొండ నుంచి నల్లగొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును తానేదార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద అతని బైక్ అదుపుతప్పి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు అంజిరెడ్డికి తీవ్ర గాయాలై అక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానిక ఎస్సై ఎన్. వెంకన్న సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని తండ్రి వద్దపల్లి మణిపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతితో సింగరాజుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ కళ్లముందే ఎదుగుతున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో బలికావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరువుతున్నారు.

## కారు, బైక్ ఢీ

### ఒకరు మృతి..



**పెద్దఅడిశర్లపల్లి,30 మార్చి ప్రభాతవార్త:** కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై చిలకమ్మరి స్టేజి సంజీవ ట్రస్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బంధువులు, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అజ్మాపురం గ్రామానికి చెందిన చెన్నకేశవులు గౌడ్ (38) పని నిమిత్తం కొండమల్లేపల్లికి వెళ్లి వస్తుండగా పక్కనే వేరే వ్యక్తితో నిలిచి మాట్లాడుతున్నాడు .దీంతోవెనుక నుండి వేగంతో కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు .కారు అత్యంత వేగంగా ఉండడంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనదారునీ పైకి దూసుకు వెళ్లినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల ,మార్చి 30, ప్రభాతవార్త :



సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘ పర్సనల్ ఇన్ చార్జి మంజుల తెలిపారు. కొక్కిరే ణి సంఘ కార్యాలయంలో కొక్కిరేణి,తిమ్మారెడ్డి గూడెం, గణపవరం గ్రామాల రైతులతో జరిగిన మహాజన సభ నిర్వహించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు.సంఘం ద్వారా రైతులకు దీర్ఘకాలిక, సల్ప కాలిక రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ వేసంగి సీజన్ లో రైతాంగ నికి సరిపడా యూరియాను అందించినట్లు ఆమె గుర్తుచేశారు.ఫర్టిలైజర్ యాప్ ను రద్దు చేయాలని, ఎప్పటి మాదిరిగానే సంబంధిత షాపుల ద్వారా యూరియాను అందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు రైతులు ఈ సందర్భంగా ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశం లో డిసిసిబి మునగాల బ్రాంచి మేనేజర్ వెంకటనారాయణ,కొక్కిరేణి, గణపవరం సర్పంచ్ లు దాసరి శీను,అమరబోయిన మట్టయ్య,సంఘ సిఇఒ గల్లా సుధాకర్,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,రావుల పెంట బ్రహ్మం,పోటు వెంకట్రామయ్య,సైదులు,సంఘ సిబ్బంది ప్రశాంత్, ఎం.సైదులు, దాసరి కోటి లింగం, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు.

కోదాడ, మార్చి 30, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ప్రారంభించిన ఆరవ్ అలైవ్ మహా ఉద్యమం కార్యక్రమం 3వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పబ్లిక్ క్లబ్ పంక్షన్ హాల్ నందు పోలీసుల అధ్వర్యంలో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించింది. వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ కే నరసింహ ప్రారంభించారు మంచివారికి పోలీసు మిత్రుడు, ఫ్రెండ్లీ పోలీస్, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా ఉంటాం, ప్రజల రక్షణలో అనుక్షణం పని చేస్తున్నాం అన్నారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలు ప్రధాన సమస్యగా మారాయని, వీటి నివారణకు జాగ్రత్తలు పాటించడం, అవగాహన ముఖ్యం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఈరోజు పోలీసు అధ్వర్యంలో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించామన్నారు. రోజంతా శ్రమించి చెమటోడ్చి సంపాదించిన డబ్బు అవగాహన లోపంతో సైబర్ మోసాల బారిన పడుతుందన్నారు. ప్రజల అత్యాశ,అవగాహన లోపాన్ని సైబర్ మోసగాళ్లు అవకాశంగా చేసుకుని డబ్బు దోచేస్తున్నరు, అప్రమత్తంగా ఉండాలన్నారు. మెసేజ్ రూపంలో వచ్చే బ్లూ లింక్స్ అనుసరించి, అపరిచితులు ఫోన్ కాల్స్ స్పందించి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు, ఓటిపి వివరాలు తెలపవద్దన్నారు. ప్రమాదంలో ఉన్నారు, మీకు బహుమతులు వచ్చాయి అంటే స్పందించి తెలియని వక్తులకు డబ్బులు పంపవద్దన్నారు. మాదకద్రవ్యాల మత్తుకు బానిసలు కావద్దు, మత్తులో నేరాలు చేస్తారన్నారు, డ్రగ్స్ లాంటి వాటి కార్యకలాపాల వివరాలు వార్డు, గ్రామ పోలీసు అధికారులకు, డయల్ 100 కు సమాచారం అందించి డ్రగ్స్ నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ముందు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పని అని, ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయడంలేదన్నారు, డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని డ్రైవర్ యొక్క కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుందని,అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిభిరం లో పట్టణానికి చెందిన అశోక్ కంటి హాస్పటల్, పుల్లూరి కంటి హాస్పటల్, సురభి కంటి హాస్పటల్, లక్ష్మి కంటి హాస్పటల్ వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు అందించారన్నారు. ఈ శిబిరం లో 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐ సుదీర్, కంటి డాక్టర్లు అశోక్ కుమార్, మల్లీశ్వరి, రామతులసి, రామ్ చరణ్, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.



## పౌర హక్కుల దినోత్సవం

నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త :

మండలంలోని రామాపురం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్స వం నిర్వహించారు. సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పౌర హక్కుల వినియోగంతోనే సమాజంలో అభివృద్ధి సాధించవచ్చున్నారు. ఎలాంటి వివక్షతకు తావు లేకుండా హక్కులను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమం ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, ఆర్ ఐ మైసూర్, ఏఈ ఓ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీల అములులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..



.. కోదాడ, మార్చి 30, ప్రభాతవార్త :

మాదిగలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షకు కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ హామీలను ప్రభుత్వం విస్మరించిందని, మాదిగలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రభుత్వం వెంటనే కార్యాచరణను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం యాదగిరి, బాణాల అబ్రహం, పోలంపల్లి శ్రీనివాస్ మాదిగ , బొల్లె పోగు స్వామి, బల్గోరి హుస్సే న్ , కందుకూరి నాగేశ్వరరావు. పిడమర్తి బాబురావు, యలమర్తి ఉపేందర్, పోలంపల్లి గురుస్వామి, పిడమర్తి బాల సైదులు, మాతంగి అఖిల్, మిట్టగనుపుల పండు, లింగారావు, బొల్లెపగు రాజేష్, కుడుముల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## భగ్గుమన్న పాత కక్షలు. .. కర్రలతో ఇరువర్గాల దాడి



కోదాడ, మార్చి 30, ప్రభాతవార్త :

మండల పరిధిలోని అడ్లూరు పునరావాస కేంద్రంలో సోమవారం జరిగిన గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి గత గ్రామసభలో చర్చించుకున్న విషయాల పురోగతిపై సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గువ్వల శిరీష అధ్యక్షుతన జరిగిన సమావేశంలో గ్రామంలోని పలు అంశాలపై చర్చిస్తుండగా వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఉపసర్పంచ్ తన అనుమతి లేకుండా నిధులు ఎలా విత్ డ్రా చేస్తారని ప్రశ్నించారు . సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్ అంశం, గ్రామంలోని దేవాలయ నిర్మాణం, ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన అంశాలపై ఇరు వర్గాలకు తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపు చేసి చదరగొట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు




## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త



:మధ్యాహ్నం భోజనం కార్మికుల బకాయిలు చెల్లించాలని, ఆరోగ్యారెంటీలు అమలు చేయడం లేదని శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులు సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.ఈ అక్రమ అరెస్టులు, ఎన్ని చేసినా ప్రజల తరఫున ఉద్యమాలు ప్రజా పోరాటాలు చేపడుతామని బి ఆర్ ఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ అన్నారు. అరెస్ట్ అయిన వారిలో.బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్.బి ఆర్ ఎస్ మండల ఉద్యమ నాయకులు రఫీ మండల మైనార్టీ నాయకులు ఎస్కే జలీల్,బి ఆర్ ఎస్ నాయకులు శ్రీరాముల శేషు, నాలుగవ వార్డ్ సభ్యులు పాలబోయిన నాగరాజు తదితరులు ఉన్నారు.

## పశు వైద్య శిబిరం

నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త

:మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. పశువు ల ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరాన్ని సర్పంచ్ ఉమా ప్రారంభించారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 52 పశువులకు చికిత్సలు నిర్వహించినట్లు పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు. గ్రామాల్లో శిబిరాలను నిర్వహిస్తున్నందున పశువులకు చికిత్సలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, నరేష్, రమణ, శ్రీను పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త :



మండలంలోని వల్లాపురం గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి కేశగాని సరిత లక్ష్మణ్ గౌడ్, సోమవారం ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యంగా ఉండేందుకు సి సి రోడ్డు నిర్మాణము చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## వరి పైర్లకు దోమపోటు తెగులు

నడిగూడెం, మార్చి 30, ప్రభాతవార్త



:మండలంలోని వివిధ గ్రామాలలో వరి పైర్లకు దోమపోటు తెగులు సోకడంతో రైతులు నష్టపోతున్నారు. తెగులు నివారణ చర్యలు చేపట్టారు. పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు రాత్రివేళల్లో చల్లగా ఉండటము వేకువ జామున మంచు కురుస్తుండడంతో వరి పొలాలు తెగుళ్ల బారిన పడ్డాయి. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి, చాకిరాల, నారాయణపురం, రామాపురం తదితర గ్రామాలలో వరి పొలాలకు దోమపోటు తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాలు కోతదశకు వచ్చిన నేపధ్యంలో తెగుళ్ల బారిన వరి పొలాలు పడటం దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తెగులు నివారణ చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మందులను పిచికారి చేస్తున్నారు. అంతేకాకుండా అధికారుల సూచనలు పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టారు.




# ఆశా వర్కర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



పెద్దవూర మార్చి 30 ప్రభాతవార్త

ఆశా వర్కర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్కె బషీర్ అన్నారు. సోమవారం సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు మండల కేంద్రంలో ఆశా వర్కర్ల రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి, వారిని అనేక రకాలు ఇబ్బంది పెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం గత ఎన్నికల్లో ఇస్తానని చెప్పి మాట తప్పారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యురాలు లింగంపల్లి వెంకటమ్మ, మండల కమిటి సభ్యురాలుమొర సత్యమ్మ విఏఎ జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య, ప్రభాకర్, సిఐటియు మండల కమిటి సభ్యులు మేడారం సత్యనారాయణ,, శిరీ మైనొద్దీన్, జయమ్మ. అన్నపూర్ణ పద్మ జయమ్మ.నాగలక్ష్మి కృ. వెంకటమ్మ కల్పన.మొద్దీన్ పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. . రాబోయే రోజుల్లో కూడా తీవ్రమైన పోరాటాలు సిఐటియూ నాయకత్వంలో అన్ని కార్మిక సంఘాలు నిర్వహిస్తామని ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తామని తెలిపారు. జయమ్మ మరియమ్మ. అన్నపూర్ణ పద్మ.జయమ్మ. నాగలక్ష్మి కృ వెంకటమ్మ కల్పన తదితరులు పాల్గొన్నారు

## టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, మా ర్చి 30. ప్రభాతవార్త:.

పశువులకు సోకే వివిధ రకాల వ్యాధుల ముందస్తు నిర్మూలనకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముందస్తు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేసుకోవాలని సర్పంచులు మేకల వెంకట్, రాయి న బో యిన పుల్లయ్య యాదవ్ లు అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని దుగ్గేపల్లి, బొర్రాయిపాలెం గ్రామాలలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల నివారణ కార్యక్రమాన్ని వారు మండల పశు వైద్యులు డాక్టర్ చందూరి నాగేంద్ర, అంజన పల్లి పశువైద్యులు సంకల మద్ది శశికళ ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులలో



సోకినప్పుడు మూతిలో కాళ్ల గిట్టల మధ్య లో పుండ్లు వచ్చి పాడిపశువులు నీరసించి పాల దిగుబడి తగ్గుతుందన్నారు. 35 ఆవులకు 341 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది డి. కృష్ణ, అసీమ్ హుస్సేన్, రాం కోటి, గోపాల మిత్రులు సైదులు, అశోక్, పశు మిత్ర రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన పై విస్తృత ప్రచారం కల్పించాలి

త్రిపురారం,మార్చి 30. ప్రభాతవార్త:.




అప్రమత్తతో కూడిన అవగాహన కలిగి ఎలాంటి మందులు లేని ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృ కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం గోడలపై ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కు సంబంధించి" వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీమ్" కార్యక్రమంలో భాగంగా నా ఆరోగ్యం నా హక్కు హెచ్ఐవి, క్షయ, సుఖ, ఏ ఆర్ టి వ్యాధులకు సంబంధించిన పలు అంశాలతో కూడిన అంశాలను తన సొంత ఖర్చులతో వ్రాయించినట్లు తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి పరీక్షలు ఉచితమని అదేవిధంగా పరీక్షల వివరాలు గోప్యం గా ఉంచి చి పరీక్షా రిపోర్టులు ఉచి తమ న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి నర్సింహాచారి, పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్, సూపర్ వైజర్ సుజాత, గాయత్రి తదితరులున్నారు.

## పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు

హాలియా ప్రభాతవార్త మార్చి 30



రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన ఏరైవ్ ఎలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్సై బండి సాయి ప్రశాంత్ లకు జిల్లా కలెక్టర్ ఏ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇరువురు అధికారులను వారు అభినందించారు.

## క్షయ రహిత సమాజ ఏర్పాటుకు సహకరించాలి

బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త:




క్షయ(టిబి) రహిత సమాజం ఏర్పాటు భాగంగా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఉప సర్పంచ్ అరిగె శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వందరోజుల ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి బృందం, బీబీనగర్ ఏయిమ్స్ సహకారంతో చాతి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ మనీషా, ప్రవీణ్, అరుణ బాయి, వార్డ్ సభ్యులు మంద భాస్కర్, కాడిగళ్ల బాబురావు, పెంటబోయిన వేణు, కడెం కిరణ్, రమేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మానవతా దృక్పథం చాటిన కొత్తపల్లి సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి



హాలియా, ప్రభాతవార్త, మార్చి 30:

నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో దివ్యాంగుడు అయినటువంటి కట్ల సాయికి మెరుగైన వైద్యం కొరకు తన సొంత డబ్బులను 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత దృక్పథం చాటుకున్నాడు కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి. కొత్తపల్లి గ్రామస్తులు కట్ల సాయి (29 )అనే యువకుడు బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా కాలం గడుపుతున్నాడు ప్రమాదవశాత్తు కంటి చూపు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న సాయికి తన వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి వెళితే స్థానిక శాసనసభ్యులు జైవీర్ తో మాట్లాడి తనకు ఉచిత వైద్యం అందే విధంగా సహకరిస్తానన్నారు. వీరి వెంట పాతనబోయిన సురేష్, కోట నాగిరెడ్డి, ఉడుతూరి భాస్కర్ రెడ్డి, ఉడుతూరి నర్సిరెడ్డి, కర్ణరమణారెడ్డి, కట్ల రామంజి, అన్నారావు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 30

: తెలంగాణ మలిదశ ఉద్యమకారుల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో సోమవారం ఉదయం హాలియా పోలీసులు ఉద్యమకారులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయిన ఉద్యమకారులు గుర్తింపు కార్డు , నెలకు 25 వేల రూపాయల పింఛను, 250 గజాల ఇంటి స్థలము, మొదలైన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమనాయకులు వద్దే సతీష్ రెడ్డి, షేక్ హుస్సేన్, సైదాచారి, పొట్టి పాక కళ్యాణ్, యువజన నాయకులు, పురా అఖిల్, సిత్రాల మహేష్, మాజీ సర్పంచ్ సైదులు ఉన్నారు.



## సర్వే నెంబర్ 67లో భూములను



## పరిశీలించిన ఎన్ఎస్పి అధికారులు

హాలియా ప్రభాతవార్త మార్చి 30

హాలియా పట్టణంలోని సర్వేనెంబర్ 67 లో గల ఎన్ఎస్పి ప్రధాన ఎడమ కాలువ బ్యాంకింగ్ ఏరియాను ఎన్ఎస్పి అధికారులతో పాటు సర్వే అధికారులు సోమవారం పరిశీలించారు. సర్వేనెంబర్ 67 లో తమ ఫిర్యాదు దారు తమ ఇంటి కూల్చివేతకు సాగునీటి పారుదల శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు అంటూ హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్ ద్వారా హైకోర్టులో పిటిషన్ వేయడంతో కోర్టు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలంటూ ఎన్ఎస్పి అధికారులకు తాఖీదుని పంపింది. దీంతో ఎన్ఎస్పి సర్వే శాఖ అధికారులు సర్వే నెంబర్ 67 లో గల భూములను పరిశీలన చేశారు. పిటిషనర్ తమ భవన ఆస్తులను ఎన్ఎస్పి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీంతో ఎన్ఎస్పి అధికారుల పరిశీలన క్షేత్రస్థాయి రిపోర్టును సాగునీటిపారుదల ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు

# పోలీసు నిర్బంధాలతో కార్మికుల పోరాటాలు ఆపలేరు

మర్రిగూడ మార్చి 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా మర్రిగూడ మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ నాటి బ్రిటిష్ కాలం నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఏ విధంగా దొరల భూస్వాముల దౌర్జన్యం ఎట్లా సాగిందో మళ్లీ ఇప్పుడు అదే తరహాలో దొరల భూస్వాముల దౌర్జన్యం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ కొనసాగిస్తుంది ఆనాడు రైతులు కార్మికులు ఆనాటి దొరలను ఎట్ల తరిమి తరిమి వేసిరో అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా




ప్రజలు తరిమికొట్టడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000 వేలు అమలు చేస్తామన్న ఎన్నికల హామీని విస్మరించిందన్నారు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అడుగుదామని సమస్యలు పరిష్కరించుకుందామని 28 మార్చి తేదీన హైదరాబాదుకు తరలి వెళ్లిన ఆశ వర్కర్లను సిఐటియు నాయకులను అరెస్టు చేయడం నిర్బంధించటం ఎందుకని ఆయన ప్రశ్నించారు గత 25 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000 వేలు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యోగ భద్రత పెండింగ్ వేతనాలు లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల పద్మ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ జంపాల వసంత అందుగుల యాదమ్మ వారాల శోభ పందుల పద్మ మెండు విజయ జాజాల అనిత రామావత్ జయమ్మ మెగావత్ విజయ రామావత్ లక్ష్మి లప్పంగి దుర్గమ్మ ఆయిలీ కలమ్మ కోయ మంజుల తదితరులు పాల్గొన్నారు

## హెచ్‌పివి వ్యాక్సిన్ వేయిద్దాం.

చండూరు రూరల్,మార్చి30,ప్రభాతవార్త:

మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందచేస్తున్న హెచ్‌పివీ వ్యాక్సిన్ కేంద్రాన్ని సోమవారం చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ వ్యాక్సిన్‌కు వేలరూపాయలు ఖర్చవుతుండగా,ప్రభుత్వ ఆసుపత్రులలో దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని ఆయన తెలిపారు.అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాస రాజు మాట్లాడుతూ 14నుంచి 15 ఏళ్ల వయస్సుగల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్‌పివి వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు.అర్హులైన బాలికలు తమ ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా తీసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా బ్లెస్సి,సూపర్వైజర్ ఝాన్సీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రజిని,మెహబూబి,మంగమ్మ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 14ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి.....



చింతపల్లి,మార్చి30,ప్రభాతవార్త:

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని బాలికలు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి వేయించుకోవాలని చింతపల్లి ప్రాథమిక అర్యోగ వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు.సోమవారం చింతపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెచ్‌పివి వాక్సిన్‌ను సర్పంచ్ కాసారపు శ్వేతశ్రీనివాస్ ప్రారంభించారు.నేటి నుండి 3 నెలల వరకు అన్ని పనిదినములలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో,అదే విదంగా ప్రతి బుధ,శనివారాలలో గ్రామస్థాయిలో ఏఎన్ యంల ద్వారా హెచ్‌పివి టీకా అందుబాటులో ఉంటుందని తెలిపారు.గర్భాశయ కాన్సర్ రాకుండా నివారించడానికి టీకా ప్రతి తల్లితండ్రి వారి పిల్లలకు వేయించాలని డాక్టర్ శ్రీదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత,జిహెచ్ఎం రామావత్ లక్షి ్మ,ఆరోగ్య సిబ్బంది తదితరులు వున్నారు.

## ఉద్యమకారుల అరెస్టు అప్రజాస్వామికం

చండూరు,మార్చి30,ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ ఉద్యమకారులు అన్నారు.ఉద్యమకారుల అరెస్టును ఖండించారు.సోమవారం అరెస్ట్ అయిన తెలంగాణ ఉద్యమకారులను చండూరు పోలీస్ స్టేషన్లో ఉంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి,రూ.25వేల పెన్షన్,సంక్షేమ బోర్డు,గుర్తింపుకార్డు,హెల్త్ ఇన్సూరెన్స్ హామీలు అమలు చేయాలని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి,శిరంశెట్టి శ్రీధర్‌బాబు ఉన్నారు.

## ముగిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ మార్చి 30 ప్రభాతవా



మ్తండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు సోమవారం నాడు రథోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ నెల 26న ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం 29 ఆదివారం రోజున రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు, అత్యంత వైభవంగా నిర్వహించారు సోమవారం ఉదయం 7 గంటలకు స్వామి వారి రథోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మంచన హరిబాబు శర్మ దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీహెచ్సీలో మెగా హెల్త్ క్యాంపు

మర్రిగూడ మార్చి 30 ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ప్రభుత్వం నిర్వహిస్తు ్తన్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం మర్రిగూడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శాలిని మేఘా హెల్త్ క్యాంపును ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సూపరిండెంట్ వైద్యాధికారి శంకర్ నాయక్ వైద్యాధికారులు దీపక్ స్థానిక ఫార్మసిస్టులు ఆశాలు వైద్య సిబ్బందినల్లగొండ జిల్లా వైద్యాన్నిపుణులు ఆర్థో, జనరల్ ఫిజీషియన్, డెంటల్, పెడియాట్రిక్, ఆప్తమాలజీ, గైనకాలజీ కి సంబంధించిన ప్రత్యేక వైద్య పరీక్షలు 218 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు స్థానిక వైద్య సిబ్బంది, ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మర్రిగూడ గ్రామ సర్పంచి వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ క్యాంపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి క్యాంపును జయప్రదం చేశారు.

## .. ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు రేణుక ఎల్లమ్మ బోనాలు

మర్రిగూడ, మార్చి 30, ప్రభాతవార్త :

మర్రిగూడ మండలం యర గండ్ల పల్లి గ్రామంలో గల రామాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామివారు గుట్టలలో కొలువై ఆధ్యాత్మిక శోభతో వెలుగొందుతున్నారు. భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ పూజలు అందుకుంటున్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా గుట్ట కింద శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం భక్తజన సందోహం మధ్య శ్రీ రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రామన్ నామస్మరణతో మారుపొంగుతున్న గుట్టపైన భక్తిశ్రద్ధలతో స్వామివారికి అర్చకులు ప్రత్యేక

# మునుగోడు వార్త

## చలివేంద్రం ఏర్పాటు

చండూరు రూరల్,మార్చి30,ప్రభాతవార్త:



చండూర్ మండలంలో గల బంగారిగడ్డ గ్రామంలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ మహమూద్,మాజి జడ్పీటీసీ మాదగోని విజయలక్షి ్మ లు ప్రారంభించారు.ఎంతో మంది ప్రజలు నిత్యం ఈ బంగారిగడ్డ రోడ్ దగ్గరికి నుండి ప్రయాణం చేస్తుంటారని,అలాంటి ప్రదేశంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని అన్నారు.యువత చదువుతోపాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం శుభపరిణామమని,గ్రామాల్లో ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. నవభారత్ యూత్ అసోసియేషన్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ చండూర్ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,గీత పనివారులసంగం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శంకర్,నాయకులు పల్లె నర్సింహ,పరమేష,కర్నాటి వెంకన్న,బీజేపీ నాయకులు మాదగోని నాగార్జున,నిమ్మల బిక్షం,టిఆర్ఎస్ నాయకులు పల్లె నరసింహ,మేడిపల్లి శంకర్,వార్డుమెంబర్లు తలారి ముత్తయ్య,కొనరెడ్డి వెన్నెల సాయి,సల్వాది కవిత మహేష్,యూత్ నాయకులు పల్లె యజ్ఞేశ్వర్,లెనిన్,రాకేష్ గౌడ్,పల్లె రాజు,సునీల్,సల్వాది కృష్ణ,చరణ్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీలో అక్రమ వసూలుపై చర్యలు తీసుకోవాలి

చండూరు రూరల్,మార్చి30,ప్రభాతవార్త:



గ్యాస్ డెలివరీ సరఫరా సమయంలో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని,వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్‌కు సోమవారం బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ చేసే సమయంలో ఆదిక డబ్బులు వసూలు చేయవద్దని ప్రశ్నిస్తే తనపై తప్పుడు ఆరోపణలు చేసిన సంబంధిత గ్యాస్ ఏజెన్సీ, డెలివరీ అతనిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.



పూజలు చేశారు. భక్తుల స్వామివారిని దర్శించుకోగా, వేద పండితుల ఆశీర్వచనం,స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ఆధ్యాత్మిక అనుభూతిని అందించే ఈ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సుందరంగా అన్ని వసతులతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లముల సంతోష్ యాదవ్, ఆలయ పూజారి మంచన హరిబాబు శర్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళే ఆశా వర్కర్ల పై సర్కారు నిర్బంధాన్ని నిరసిస్తూ చిట్యాల లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని భువనగిరి రోడ్డు పై సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిపిన ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు హాజరై మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి ముందుగా అనుమతి ఇచ్చిన ప్రభుత్వం తర్వాత ఆశా వర్కర్ల ఇండ్ల వద్దకు వెళ్ళి ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అరకొర వేతనాలతో పని చేస్తున్న ఆశా వర్కర్ల మీద అదనపు పనులు చెబుతూ వారిచే వెట్టిచాకిరి చేపిస్తున్నారని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస



వేతనం పద్దెనిమిది వేల రూపాయలు అందించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నార్కట్ పల్లి మండల కన్వీనర్ బొబ్బల అరుణ జ్యోతి, ఆశా వర్కర్ల సంఘం చిట్యాల, నార్కట్ పల్లి మండల నాయకులు లక్ష్మి, నీరజ, పద్మ, వాణి, గుత్తా సరిత, వేముల అరుణ, నీలమ్మ, రేణుక, శైలజ, జయమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.1.50 లక్షలు ఆర్థిక సాయం

**నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :**



నకిరేకల్ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన చిర్రబోయిన నరేష్ అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన మృతితో కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లో పడింది. ఈనేపథ్యంలో నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక చేయూత అందించే ఉద్దేశ్యంతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ చిర్రబోయిన లక్ష్మీ సత్యనారాయణ ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు, దాతల ద్వారా సేకరించిన రూ. 1.50లక్షలు నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. భవిష్యత్తులోనూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా భరోసా కల్పించారని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సాయిరాం లెమన్ కంపెనీ రూ. 20వేలు, సర్పంచ్ చిర్రబోయిన లక్ష్మీ సత్యనారాయణ, కౌన్సిలర్ మట్టిపల్లి కవిత, మాజీ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మణ్, వంగల వెంకట్ రెడ్డి, బీటీ ప్రసాద్ లు రూ.10వేలు చొప్పున సహాయం చేశారు. అదేవిధంగా చందంపల్లి సర్పంచ్ మాచర్ల చంద్రకళ యాదగిరి, చిర్రబోయిన నల్లభిక్షం, గాదగోని మహేష్, ముక్కాముల నరేష్, చిర్రబోయిన చింటూ శ్రీను, నోముల విజయ్ కుమార్, బొడ్డు వెంకన్న, రవి శంకర్ గౌడ్, సూదిరెడ్డి జైపాల్ రెడ్డి, భిక్షం (కాంటాక్ట్), వెంకన్న ఎన్ఎల్సీ, ఎస్పీడీ ప్రసాద్, బీవీఆర్ సతీష్, బీఎస్ఎల్ మల్లికార్జున్, వంగాల బింరెడ్డి లు రూ. 5వేల చొప్పున సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, చిర్రబోయిన పోల్ రాజు, కొమ్మరబోయిన రాములు, ముక్కామల వేంకన్న, ముక్కామల సురేష్, చిర్రబోయిన ఉపేందర్, చిర్రబోయిన రవి, చిర్రబోయిన శ్రీధర్, కొమ్మరబోయిన తేజ, బింగి పెద్దులు, బింగి పరమేష్, చిర్రబోయిన మధుకర్, చిర్రబోయిన అంజయ్య, చిర్రబోయిన మల్లేష్, బొడ్డు మల్లేష్, బింగి సైదులు, కొమ్మనబోయిన పవన్, కొమ్మనబోయిన రమేష్, చీమల మల్లేష్, చిర్రబోయిన నాగరాజు, హరీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్ అందజేత

**నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :**

భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం 1కి ప్రీస్కూల్ మెటీరియల్‌ను సోమవారం అందజేశారు. ఈ మేరకు మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి చేతుల మీదుగా అంగన్‌వాడీ కేంద్రానికి ఎల్ఈడి టీవీ, వాటర్ బాటిల్స్, స్కూల్ బ్యాగులు, ర్యాకులు, ఆట వస్తువులతో పాటు తదితర సామగ్రిని అందజేసి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యను ఆహ్లాదకరంగా, ఆటపాటలతో బోధించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నారని చెప్పారు. ఒక సర్వే ప్రకారం ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల కంటే అంగన్వాడీ పిల్లల ఐక్యూ మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పిల్లలు, తల్లిదండ్రులను ప్రోత్స



హించేందుకు ఈ విద్యా సామగ్రిని అందించామని తెలిపారు. ప్రతి మహిళ పొదుపు అలవాటు చేసుకోవాలని, ఆపద సమయంలో ఉపయోగపడే పాలసీలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు మంజుల, వార్డ్ సభ్యులు వెంకటమ్మ, శ్రీను, లీల, సైదమ్మ, సంతోష్, రాధాకృష్ణ, నకిరేకల్ సీడీపీఓ అస్రా అంజుం, సూపర్వైజర్ జి. సునీత, ప్రథం ఎన్జీఓ ప్రతినిధి అరుణశ్రీ, బీసీ ప్రేమ్ సాగర్, అంగన్వాడీ టీచర్లు సూర్యకళ, నాగమణి, ముత్తమ్మ, శోభా, విజిత తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులపై ఏబీవీపీ ధర్నా..

**విద్యార్థుల భద్రతపై ఆందోళన**

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో సోమవారం రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. విద్యార్థి



నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని యూనివర్సిటీ యాజమాన్య నిర్లక్ష్యంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ హనుమాన్ మాట్లాడుతూ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల యూనివర్సిటీ రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా రోడ్ల మలుపుల వద్ద కంకర, రాళ్లు, డస్ట్ పేరుకుపోవడంతో వాహనాలు జారి పడుతున్నాయని, దుమ్ము అధికంగా లేవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల క్రితం ఏఈ కార్యాలయం ముందు ధర్నా చేసినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ నిర్లక్ష్యం కారణంగానే ఆదివారం ఇద్దరు విద్యార్థులు బైక్‌పై వెళ్తూ జారి పడిన ఘటన చోటు చేసుకుందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సందర్భంలో సమస్యలను వివరించేందుకు ప్రయత్నించినప్పటికీ, అధికారులు పూర్తి స్థాయిలో స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. విద్యార్థుల సమస్యలను సీరియస్‌గా తీసుకోకపోవడం యాజమాన్య వైఫల్యమని విమర్శించారు. దీనికి నిరసనగా విద్యార్థుల భద్రత దృష్ట్యా నిర్మాణ పనులను తాత్కాలికంగా ఆపివేశామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సంపత్, అజయ్, సుధీర్, సతీష్, విజయ్, వెంకటేష్, నందు, సాయి తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల బిల్లులు పెండింగ్ పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిట్యాల పోలీస్ స్టేషన్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో చిట్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఆగు అశోక్ యాదవ్, జిట్ట శేఖర్ తదితరులు ఉన్నారు

# అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేవు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30**



నేటి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధుల అరెస్టులు వివాదాస్పదంగా మారాయి. చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ మాట్లాడుతూ, అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయలేమని స్పష్టం చేశారు. గతంలో గ్రామానికి సేవలు చేసిన సర్పంచ్‌లను ఈ విధంగా అవమానించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో, పోలీసులు ముందస్తు చర్యగా అర్ధరాత్రి సమయంలోనే పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా రాజకీయ చర్చలకు దారితీస్తోంది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే పాత బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, అరెస్టైన వారిలో చిన్న నారాయణపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహా యాదవ్ కూడా ఉన్నారు.

# రాములు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రేగట్టె

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకుట్ల రాములు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ నలగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి సోమవారం మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మరణం వారి కుటుంబానికి తీరనిలోటని వారిని ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో వార్డు సభ్యులు దాసోజు బిందు కోటి, పెద్ద మాల దొడ్డి రాములు, మర్రి నరసింహ, చీర మధు, కొమ్ము అశోక్, దయాల స్వామి, దొడ్డి శివ, బుచ్చి రాములు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల వారు రహదారి భద్రత చర్యలను చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 30** సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి ఆయన" జిల్లా స్థాయి రహదారి భద్రత" సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఉన్న ఆయా రహదారులు, వాటిపై ఉన్న బ్లాక్స్ స్పాట్స్, ఇప్పటివరకు సంభవించిన రోడ్డు ప్రమాదాలు, సంభవించిన మరణాలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను పోలీసు శాఖ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ రహదారి భద్రతపై సమాజంలోని అన్ని వర్గాల వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "సురక్షితంగా చేరుకోండి "కార్యక్రమం పై ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ, మున్సిపల్ వార్డు సభల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అంతేకాక లైసెన్స్ రిజిస్ట్రేషన్, లైసెన్సు సేవా పోర్టల్ పై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉన్నందున ,హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. హైవే పెట్రోలింగ్, హైవేపై ప్రమాదాలు జరిగిన వెంటనే 20 నిమిషాల లోపు పోలీసు లతోపాటు, సంబంధిత శాఖల అధికారులు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ,పోలీసులు



గుర్తించిన రహదారుల బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు సంభవించకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ఏప్రిల్ మొదటి వారంలోగా గుర్తించిన రహదారులపై బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ఇతర రహదారి అథారిటీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం తో పాటు, జిల్లా అధికార యంత్రం తీసుకున్న చర్యల వల్ల గడచిన 18 నెలల్లో ఆయా రహదారులపై బ్లాక్ స్పాట్ల సంఖ్య ను 58 నుండి 38 తగ్గించామని, అలాగే మరణాల సంఖ్య ఏడు శాతానికి తగ్గించగలిగామని తెలిపారు. ఇటీవల కాలంలో చాలామంది మైనర్ యువకులు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనివల్ల ప్రమాదాలు సంభవించేందుకు అవకాశం ఉందని ,అందువల్ల తల్లిదండ్రులు టీచర్ల సమావేశంలో పాఠశాల విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ముకుందాపురం, మాడుగులపల్లి, నల్గొండ టౌన్, హాలియా, నకరేకల్, కొండ భీమనపల్లి, దేవరకొండ, చింతపల్లి నుండి మాల్ తదితర రహదారులపై సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణకు కు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రహదారి ప్రమాదాల నివారణకు కృషిచేసిన అధికారులు ఇతర అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్పీలు అభినందన పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ,జాతీయ రహదారులు ,మున్సిపల్ కమిషనర్లు,ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు .

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,**

**అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం**



**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త మార్చి 30** నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో"అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ముఖ్య అతిథిగా హాజరై ప్రజలు మరియు వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు పోలీస్ కళాబృందం మరియు చిన్నారుల నృత్యం ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు



ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సమయం లో ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎస్పీ మాట్లాడుతూ, యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతపై సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి చర్యలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అదేవిధంగా, వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర వాహనదారులు పాల్గొన్నారు.

# అరెస్టు"లతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న ప్రభుత్వం**

**బొడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ, మార్చి 30,ప్రభాత వార్త :** అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. సోమవారం నిరుద్యోగుల అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను ఎన్నికల ముందు నమ్మించి, తీరా గద్దెనెక్కాక నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,వయోపరిమితి 46 నుంచి 34కి తగ్గించి నిరుద్యోగుల భవిష్యత్తుతో రేవంత్ సర్కార్ ఆటలాడుతుందని ఆయన అన్నారు. తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ లేదు, రూ. 4,000 నిరుద్యోగ భృతి ఏమైంది. బడ్జెట్లో "జాబ్ క్యాలెండర్" ఊసే లేదు, అదేవిధంగా బడ్జెట్ లో 2 లక్షల ఉద్యోగాల ప్రస్తావన లేకపోవడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.




# నాసిరకం మట్టితో రింగు రోడ్డు నిర్మాణం

# చేపడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్**



**నల్గొండ రూరల్ మార్చి 30, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణ శివారు ప్రాంతాల నుండి నూతనంగా నిర్మాణం చేపడుతున్న రింగు రోడ్డుకు నాసిరకం మట్టి, కంకర వాడుతున్న కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపడుతున్న రింగు రోడ్డుకు సంబంధించి చుట్టూ ఉన్న చెరువుల, కుంటల నుండి మట్టిని అక్రమంగా తొవ్వుకొచ్చి నాణ్యత లేని మట్టితో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. చెరువులకు, కుంటలకు మట్టిని తరలించడానికి ఎలాంటి అనుమతులు కూడా లేవని తెలిపారు. ఈ విధంగా చెరువుల్లో బంక మట్టిని అక్రమంగా తరలిస్తే వర్షాలకు వచ్చి చెరువులో చేరినటువంటి నీరు వెంటనే ఇంకిపోయే అవకాశాలు ఉంటాయన్నారు. ఎందుకనగా పైపొర బంకమట్టితో ఉన్నట్లయితే మీరు ఎక్కువగా ఇంకిపోవడానికి అవకాశాలు ఉండవు మరి ఆ విధంగా బంక మట్టిని తరలించిన మొరం తేలి చెరువులో ఎన్ని నీళ్ళ చేరిన నెల రూపంలో వెంటనే ఇంకిపోవడం వల్ల త్రాగు సాగునీటి వసతికి అనేక ఇబ్బందులు అవుతాయి రాబోయే రోజుల్లో భావితరాలకు మనం సరైన నీటి వనరులను అందించలేక పోతామని అన్నారు.. ఈ విధంగా పాల్పడుతున్నటువటి వ్యక్తుల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని తెలిపారు..

# ఆశా వర్కర్ల, సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య**



**దేవరకొండ, మార్చి 30, ప్రభాత వార్త :** ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈనెల 28న ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నను భగ్నం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆశా వర్కర్లను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య తీవ్రంగా ఖండించారు. ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులను, నిర్బంధాలకు వ్యతిరేకంగా సోమవారం దేవరకొండ పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై ఆశ వర్కర్లతో కలిసి రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓడపల్లి యాదగిరి, ఎండి రహీం, బిజిలి లింగయ్య, బుడిగ వెంకటేష్, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు శైలు, బోడ లక్ష్మి, విమల, పార్వతి, పుష్పలత, సునీత, రేణుక, మంజుల, కోటమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరును కొత్త అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు నియోజకవర్గ సాధన సమితి వినతి**

**మోత్కూర్, మార్చి 30 ప్రభాతవార్త;**



రాబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మోత్కూరును నూతన నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ సాధన సమితి సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోత్కూర్ కేంద్రంగా అడ్డగూడూర్, ఆత్మకూర్ (ఎం), గుండాల మండలాలతో పాటు మరో మండలాన్ని కలుపుతూ కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో రామన్నపేట నియోజకవర్గంలో ఉన్న ఈ మండలాలు పునర్విభజన తర్వాత విడిపోయి అభివృద్ధి పరంగా వెనుకబడ్డాయని తెలిపారు. మోత్కూర్ గతంలో మేజర్ గ్రామపంచాయతీగా, తాలూకా కేంద్రంగా పనిచేసి ప్రస్తుతం మున్సిపాలిటీగా ఏర్పడిందని పేర్కొన్నారు. మోత్కూర్‌కు సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో గుండాల, ఆత్మకూర్ (ఎం), అడ్డగూడూర్ మండలాలు ఉండటంతో ఇక్కడ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగుతుందని వివరించారు. ప్రస్తుతం కోర్టు, రెవెన్యూ, పోస్టుమార్టం వంటి అవసరాల కోసం ప్రజలు సుమారు 40 కిలోమీటర్ల దూరంలోని రామన్నపేట, భువనగిరి వరకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ ఇబ్బందులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తే మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు పరిసర మండలాల సమగ్ర అభివృద్ధికి దోహదం అవుతుందని తెలిపారు. అదేవిధంగా మోత్కూర్ నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఉండటంతో ప్రజలకు సమయం, ఖర్చు రెండూ తగ్గుతాయని పేర్కొన్నారు. అందువల్ల మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను వారు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో గుజ్జ సోమ నరసయ్య, దెబ్బటి సోంబాబు ఉన్నారు




## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిది

**. బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త:**



పేద ప్రజలకు అత్యవసర పరిస్థితులో ఆర్థిక భరోసాని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని తూరు గ్రామానికి చెందిన రామాచారి అత్యవసర చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ వో సి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ గూడూరు నిఖిల్ రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పట్టణంలో మౌలిక వసతుల విస్తరణకు ఆమోదం

**వీధి కుక్కలు, కోతుల నియంత్రణపై చర్యలు**

**వేసవిలో త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యం**

**మోత్కూర్, మార్చి 30 ప్రభాతవార్త;**



స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల ప్రధాన లక్ష్యంగా పలు అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణంలో వీధి కుక్కలు, కోతుల బెడదను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. వేసవి కాలంలో త్రాగునీటి కొరత లేకుండా సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వ నిధులు సమకూర్చుకోవాలని తీర్మానించారు. పబ్లిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఆధునిక టాయిలెట్లు ఏర్పాటు చేయడం, తై బజార్‌ను వేలం వేయడం, అంబేద్కర్ విగ్రహం సమీపంలోని హెచ్ డి ఎఫ్ సి వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరడం వంటి అంశాలకు ఆమోదం తెలిపారు. అదేవిధంగా 12 వార్డుల్లో అవసరమైన ప్రదేశాల్లో యు జి డి ఎఫ్ ఎస్ టి పి, వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పట్టణంలోని వరద కాలువకు ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శుద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలని సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కూర్మెళ్ళ ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండ శోభ, మొగుళ్ళ అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న, మెంట రమణతో పాటు మేనేజర్ ప్రభాకర్, అకౌంటెంట్ వై. మత్స్యగిరి, వార్డు అధికారులు మహేష్, నిఖిల్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త:**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సార పావని కుటుంబ సభ్యులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో మంజూరైన 98 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొలను సత్యమని శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, నాయకులు తూపల్లి లింగారెడ్డి, కొలను బాల్ రెడ్డి, నేదునూరి మహిపాల్ రెడ్డి, సార భాను, జినుకుంట్ల మోనిక శంకర్, పెరుమాండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సాధనలో అందరూ కలిసి రావాలి

**మోత్కూర్, మార్చి 30 ప్రభాతవార్త:**



మోత్కూర్‌ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు అతీతంగా కలసి ముందుకు రావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం మోత్కూర్‌లోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోత్కూర్ ప్రాంతం పరిపాలనా పరంగా, భౌగోళికంగా అనుకూల పరిస్థితులు కలిగి ఉందని చెప్పారు. గతంలో తాలూకా కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం మున్సిపాల్టీగా ఏర్పడిందని గుర్తుచేశారు. గుండాల, అడ్డగూడూర్, ఆత్మకూర్ ఏం మండలాలకు కేంద్రంగా మోత్కూర్‌లో పలు ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్య, సంక్షేమం, పరిపాలన రంగాల్లో అవసరమైన సదుపాయాలు ఇప్పటికే ఉన్నాయని, ఇది నియోజకవర్గంగా రూపుదిద్దుకోవడానికి అన్ని వసతులు అనుకూలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే మోత్కూర్‌ను అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధించే వరకు అన్ని వర్గాలు ఏకమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

## బాలచందర్ కు స్వర్ణ నంది పురస్కారం

**బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త**



:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలానికి చెందిన సామాజిక కార్యకర్త డా. బుర్రి బాలచందర్ గౌడ్ కు ఉగాది సందర్భంగా ప్రతిష్టాత్మక స్వర్ణ నంది పురస్కారం లభించింది. కళా నిలయం కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉగాది, శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. మండలంలోని పడమటి సోమరం గ్రామానికి చెందిన డా. బుర్రి బాలచందర్ గౌడ్ సామాజిక సేవా(రక్తదానం చేస్తూ) కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు గాను ఈ నంది అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్, అబిడ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చలనచిత్ర నటుడు సూర్య శ్రీనివాస్, దైవాజ్ఞ శర్మ గారి చేతుల మీదుగా డా. బుర్రి బాలచందర్ గౌడ్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొని డా. బుర్రి బాలచందర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వర ఆలయానికి ఏసీ విరాళం

**మోత్కూర్, మార్చి 30 ప్రభాతవార్త;**



మోత్కూర్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ రూ.50 వేల విలువైన ఎయిర్ కండీషనర్‌ను విరాళంగా అందజేశారు. ఆలయ గర్భగుడిలో వేసవి కాలంలో జరిగే ప్రత్యేక పూజలు, అభిషేకాల సమయంలో భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ విజ్ఞప్తి మేరకు మార్కెట్ చైర్మన్ సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏసీని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విమల వెంకటేశ్వర్లు గౌడ్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుర్ర యాదయ్య, క్రిష్ణ, ఉయ్యాల అంజయ్య, అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు, బొల్లెపల్లి సీతయ్య, పట్టురి అంజయ్య, ఉప్పలయ్య, బందెల రవి, తొట్ల యాదగిరి పాల్గొన్నారు

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కౌన్సిలర్ అశోక్ నాయక్.

**మిర్యాలగూడ,మార్చి 30. ప్రభాతవార్త:.**
మిర్యాలగూడ పట్టణంలోని శివారు ఆవాస ప్రాంతమైన అతి పెద్ద ఇందిరమ్మ కాలనీ నాలుగు లే ఓఅవుట్ లతో కూడిన 6వ వార్డు సత్వర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని స్థానికవార్డ్ కౌన్సిలర్ అడావత్ అశోక్ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక వార్డులోని అన్ని ప్రాంతాలకు మున్సిపల్, విద్యుత్ శాఖఅధికారులతో కలిసి నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అవసరం ఉన్న చోట నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సమయంలో వార్డు పరిధిలోని 4 లే అవుట్ ల లో ఈ ప్రాంతానికి చెందిన తాను లో ప్రజలతో గల సత్సంబంధాలతో త్రాగునీరు, పారిశుద్ధం విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల గురించి తెలిసిన వ్యక్తిగా తాను గుర్తించిన పలు సమస్యలను స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ ఛైర్ పర్సన్ చిలుకూరి సుధబాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో వార్డుని అభివృద్ధి పరుస్తానన్నారు. వార్డు



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనకు సమస్యలు ఉంటే నేరుగా మధ్యవర్తిత్వం లేకుండా తమ దృష్టికి తీసుకురావాలని,అవినీతి రహిత అభివృద్ధే ధ్యేయంగా అందరి సహకారంతో పట్టణంలోనే మోడల్ రోల్ వార్డుగా తీర్చిదించేందుకు పని చేస్తానన్నారు. వారి వెంట వార్డు అధ్యక్షులు అంబటివెంకట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, పసుపులేటి రాము, అంజి,భాస్కర్,పండు తదితరులున్నారు

# మిర్యాలగూడలో ఘనంగా లక్ష కుంకుమార్చన

శ్రీ హయగ్రీవ ఇష్టి యజ్ఞం
8 వేల మందికి అన్నదానం







**మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త**
శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి గ్రౌండ్ లో నిర్వహిస్తు శ్రీ మహాలక్ష్మి ష్మ యాగాము సోమవారం (నాలుగవ రోజు) ఉదయం 9:30 గంటలకు మంగళ సౌభాగ్యాల కొరకు లక్ష కుంకుమార్చన ప్రారంభించారు. శ్రీ హయగ్రీవ ఇష్టి యజ్ఞం, సాయంత్రం 6 గంటలకు ప్రవచన వేదికపై సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, పండిత ప్రవచనాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము దంపతులు, బండారు ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్యలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సుమారు 8 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వసుంధర ఆలయ సేవా సంఘం సేవకులు పలు సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో యాగ మహోత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్,చీదెల్ల శ్రీనివాస్ (ఆయిల్) గుంటూరు చంద్రశేఖర్, గుండా నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఆర్టిజన్ పీస్ రేట్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

**మిర్యాలగూడ, మార్చి, 30. ప్రభాతవార్త**
విద్యుత్ ఆర్టిజన్ అన్ మ్యాన్డ్, పీస్ రేట్ కార్మికుల సమస్యల సాధనకై వచ్చే నెల 8న తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీ ఏఈ జెఎసి ) ఆధ్వర్యంలో చేపట్టనున్న కరెంటోళ్ల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ కార్యదర్శి నర్సింగ్ రాము,అధ్యక్షులు నెలిమి ఆదిరెడ్డిలు కోరారు. నిరవధిక సమ్మె విజయవంత సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్హ తల ఆధారంగా ఆర్టీ జన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని, వారికి ఉమ్మడి రాష్ట్రంలో రూపొందించిన ఏపీ ఎస్సీబీ సర్వీస్ రూల్స్ ను అమలు చేయడంతో పాటు తెలంగాణ విద్యుత్ పంపిణీ, తయారీ సంస్థల ( టీజీఎస్ పి డీసీఎల్, టీజీఎస్)ల్లో అండ్ మానడ్ వర్కర్లను ఆర్టిజన్ లు గా విలీనం చేయాలన్నారు. విద్యుత్ సంస్థలు 2016 డిసెంబర్ 4 కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పని చేస్తూ ఇప్పటికే పొరుగు సేవలు ఒప్పంద కార్మికులు కొనసాగుతున్న వారిని ఆర్టిజన్ కార్మికులుగా



గుర్తించాలన్నారు. సంస్థలో పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించడంతోపాటు 2026 పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 7 లోగా సమస్యలు పరిష్కరించకుంటే నిరవధికసమ్మెకు వెళ్తామన్నారు. మిర్యాలగూడ, హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలిసాబ్ తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం శ్రీనివాస్, సమ్మెకు 1104 కార్యదర్శి నరేందర్ రెడ్డి, అధ్యక్షులు షఫీ ఖాన్,327 కార్యదర్శిపి.రాజేశ్వరావు, అధ్యక్షులు వై ఆంజనేయులు, టిఆర్ఎస్ వీకేఎస్ కార్యదర్శి సైదులు, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యదర్శి కొండేటి అశోక్, అధ్యక్షులు కొండల్ నాయక్,ఓ సి సంఘం కార్యదర్శి కృష్ణారెడ్డి, అధ్యక్షులు చిరంజీవి, మైనార్టీ సంఘం కార్యదర్శి షరీఫ్,అధ్యక్షులు ఎండి రిజ్వాన్, రియాజ్ లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు

## ఆశా వర్కర్ల ఆందోళన

**మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త**
కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆశా వర్కర్లు ఆందోళన చేశారు. . ప్రభుత్వం శ్రమకు తగిన వేతనం అందించకుండా ఏండ్ల తరబడిగా తమ సేవలు పొందుతున్నదన్నారు. తమ సేవలని గుర్తించి ప్రభుత్వం పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేదంటే నిరవధిక సమ్మె చేస్తామని అన్నారు.






## మిర్యాలగూడలో 4న శాంతి ర్యాలీ

**మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త**



అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 4న మిర్యాలగూడలో ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు బీసం రామయ్య, సత్యనారాయణరావు,ఖాజా హమీదుద్దీన్ లు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా పాల్పడుతున్న అధర్మయుద్ధంతో లక్షలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, పలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతో పాటు, ప్రాణ నష్టం, చమురు నిల్వల కొరత ఏర్పడుతుందన్నారు. అమెరికా పాల్పడుతున్న అధర్మ యుద్ధాన్ని వెంటనే నివారించాలని, ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ప్రపంచ శాంతి నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వాదులు నారాయణరెడ్డి, కస్తూరి ప్రభాకర్, మాలోతు దశరథ్ నాయక్, ఎం.ఎ.ఖాదర్, అమీర్ షరీఫ్,బాలస్వామి, కిరణ్మయి, చేగొండి మురళి యాదవ్ మహేష్, ఎండి.జానీ, ఎండి.ఖాజాలు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్

**మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త**



అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల హక్కులను కాలరాస్తున్నదని బీ ఆర్ఎస్ దామరచర్ల మండల పార్టీ అధికార ప్రతినిధి ధనావత్ ప్రకాష్ నాయక్ అన్నారు. హామీల అమలు కోరుతూ అసెంబ్లీ ముట్టడి కి యత్నించిన ఉద్యమకారులు నిరుద్యోగులు మాజీ సర్పంచులను సోమవారం అరెస్ట్ చేసి వాడపల్లి స్టేషన్లో నిర్బంధించడాన్ని ఖండించారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు అరెస్ట్ లు నిదర్శనం అన్నారు. హామీల అమల్లో విఫలం అయిన కాంగ్రెస్ పాలకులకు ప్రజలే తగినబుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సచిన్,లింగారెడ్డి, లింగ నాయక్ సైదులు,పున్నా నాయక్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పశువులకు టీకా కార్యక్రమం ప్రారంభం

**గుండాల, మార్చి 30 (ప్రభాతవార్త)**
: మండలంలోని పాచిల్ల గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆలంశెట్టి మహేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత టీకా కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వమే టీకా ఖర్చును భరిస్తున్నందున ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే, పశువులకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా గోపాల మిత్రుల ద్వారా వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్, ఉప సర్పంచ్ పందుల రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రులు వంగూరి గోవింద్, పాలడుగు కృష్ణ, నరేష్, శ్రీను, శేఖర్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, ఉచిత విద్య

ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 30, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా య బృందం సోమవారం పట్టణం లోని ఎంపీపీఎస్ ఎన్ ఎస్పీ క్యాంప్ ఎంపీపీఎస్ సీతారాంనగర్ ఎంపీపీ ఎస్ మల్లన్న నగర్ ప్రాథమిక పాఠ శాలల్లో ముందస్తు బడిబాట కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ సౌకర్యాలు, నాణ్యమైన బోధనపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తల్లి దండ్రులను చైతన్యం చేస్తున్నా మన్నారు. 5 వ తరగతి పూర్తి చేసు కున్న విద్యార్థులందరినీ ఉన్నత విద్యాభ్యాసం కోసం జడ్ పి హెచ్ ఎస్ హుజూర్ నగర్ పాఠశాల లో చేర్పించాలని ఉపాధ్యాయులను, తల్లి దండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, పూర్తి అర్హత



కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూని ఫాంలు, నాణ్య మైన మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాస్ రూమ్ సౌకర్యాలు వుంటాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతోందని, తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తు న్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు మహబూబ్ జానీ, కర్నే వెంకటేశ్వరరావు, వేముల శ్రీనివాస్, కెవి సత్యనారాయణ, దేవిశెట్టి రవి, సిఆర్పి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ కోదండ రాముడి వార్షిక కళ్యాణ మహోత్సవం

నేరేడుచర్ల మార్చి 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం కన్నుల పండువగా, అత్యంత భక్తిశ్రద్ధలతో వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని నిర్వ హించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామనసింహ తేజ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి మొదటగణపతి పూజ చేసి అనంతరం వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా, సాంప్రదాయ సిద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు వివిధ ప్రసాదాలను అన్నప్రసాద వితరణను చేశారు, ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, ఎస్ ఐ రవీందర్, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, ఎంపీ ఓ నాగరాజు, కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, అరూర్ విజయలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, ఉప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, జెట్టి వెంకన్న, నిమ్మగడ్డ సుబ్బారావు, గోళ్ళ సుధాకర్, పొనుగోటి జంగారావు, కత్తి సుధాకర్ రెడ్డి, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు, కుంకు మోహన్ రావు, తడకమళ్ళ హేమంత్, తడకమళ్ళ పరమేశం, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ అజయ్, మా శెట్టి మోహన్, కొఢతం ఆదిరెడ్డి, కుంకు చిన్నయ్య, కాంపల్లి నర్సిరెడ్డి, కాంపల్లి నారాయణరెడ్డి, ఉమ్మడి సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వరిపంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు

పాలకీడు మార్చి 30, ప్రభాతవార్త

పాలకీడు మండల పరిధిలోని శూన్య పహాడ్ మరియు గుడుగుంట్లపాలెం గ్రామాలలో 120 రోజులు పంటకాలం కలిగిన సన్న రకం వరి రకాల్లో అసమాన పూత రావడం జరిగిందని రైతులు ఫిర్యాదు మేరకు వ్యవసాయ అధికారి మరియు జిల్లా వ్యవసాయ అధికారి సూర్యాపేట వారి విజ్ఞప్తి మేరకు డాక్టర్ వి శ్రీధర్ సీనియర్ శాస్త్రవేత్త, వృక్ష ప్రజనాన్ విభాగం మరియు శ్రీమతి కే. సంధ్య రాణి, సేద్య విభాగం వ్యవసాయ పరిశోధస్థానం కంప సాగర్ నుంచి క్షేత్ర పరిశీలనకు ఈరోజు ఆయా గ్రామాల్లో సందర్శించి ఆ రకాల యొక్క పూర్తి వివరాలను రైతులతో తెలుసుకొని అలాగే పూర్తి పంటల పరిశీలన చేయడం జరిగినది. మరియు ఆ పంటల నమూనాలను సేకరించడం జరిగింది. సేకరించిన నమూనాలను విశ్లేషించి తుది నివేదికను రెండు, రోజుల్లో జిల్లా వ్యవసాయ అధికారికి



సమర్పిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ క్షేత్ర పరిశీలనకు కంపెనీల ప్రతినిధులు కూడా హాజరు కావడం జరిగినది. ఈ పరిశీలనలో బి కళ్యాణ్ చక్రవర్తి మండల వ్యవసాయ అధికారి, పి గోపి మరియు వై శ్రీకాంత్ వ్యవసాయ విస్తరణ అధికారులు, రతన్ సింగ్, కృష్ణ, కిష్టపాటి లింగారెడ్డి, సారెడ్డి రామిరెడ్డి మరియు దొంగల వెంకటయ్య , మరియు ఇతర రైతులు హాజరు కావడం జరిగింది.

# ముఖ్యమంత్రి కి లేఖ రాసిన నక్కా శ్రీనివాస్ బీసీలకు 42 రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**పాలకీడు మార్చి 30, ప్రభాతవార్త** పాలకీడు మండలం శూన్యపహాడ్ గ్రామానికి చెందిన నక్కశ్రీనివాస్ ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన 42 రిజర్వేషన్ హామీని తక్షణం అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ కింద ప్రత్యేక నిధులు కేటాయించాలని, అలాగే బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని నక్క శ్రీనివాస్ సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. బీసీలు రాష్ట్రంలో గణనీయమైన శాతాన్ని కలిగి ఉన్నప్పటికీ, వారికి తగిన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో ఆలస్యం



కారణంగా బీసీ విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, కొందరు విద్యా ర్థులు చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రాబోయే ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికలకు ముందే బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయాలి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలి, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి, అని ఆయన డిమాండ్ చేశారు.




# పెన్షనర్లందరికీ ఆరోగ్య కార్డులు జారీ చేయాలి

విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి



**నేరేడుచర్ల మార్చి 30 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లందరికీ ఆరోగ్య కార్డులు జారీ చేయాలని నేరేడుచర్ల మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు, ఆయన సోమవారం స్థానిక పెన్షనర్ల భవనంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల్లో మాట్లాడుతూ ప్రభుత్వం డిఆర్, పిఆర్సీలను వెంటనే అమలు చేయాలని కోరారు, అనంతరం ఈనెలలో జన్మించిన చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, చాలా వీరభద్రరావు, బి శ్రీనివాస రావు, ఆర్ మంగ్య నాయక్, కే జయసుందర్రావు, లతోపాటు నూతనంగా ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, పదవ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి వెంకటమ్మలను ఘనంగా పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, బి బుద్ధారెడ్డి, జిలకర రామస్వామి, ఎం వెంకటేశ్వర్లు, దేవ బిక్షం, ఉప్పల లక్ష్మారెడ్డి, వై లక్ష్మీకాంతమ్మ, పి తెరిసా, జి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హుజూర్ నగర్ టౌన్, మార్చి 30, ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికుల సమస్యల ను ప్రభుత్వాలు వెంటనే పరిష్క రించాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హుజూర్ నగర్ పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మి కులు సోమవారం లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నాకు బయ లుదేరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఉపయోగం లేకుండా నిర్వహిస్తున్న సి ఎస్ సి హెల్త్ టెస్టుల ద్వారా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు వృథా అవుతున్నాయే తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు. వెల్ఫేర్ బోర్డు పథకాలను ప్రైవేటు ఇ న్సూరెన్స్ కంపెనీలకు అప్పగిం చకుండా ప్రభుత్వం నేరుగా కార్మి కులకు సేవలందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్ లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఈ సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దిశగా రాష్ట్ర నా యకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు జంజరం కోటేశ్వరరావు, కొమరరాజు, ముల కలపల్లి పద్మ, కృష్ణయ్య, వీరబాబు, పట్టణ కస్తాల శాంతయ్య, జాన్, సైదా ముస్తఫ, కంచుపాటి రాంబా బు, వీరస్వామి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వరి చేనుకు ట్యాంకర్ నీళ్లే దిక్కు....

## ఎండిపోతున్న వరి చేనుకు మూడు ట్యాంకర్ల ద్వారా నీళ్లు



.. రాజాపేట, మార్చి 28, ప్రభాతవార్త

ఎండలు మండుతున్నడంతో చెరువులు కుంటలు ఎండిపోయి మరోవైపు భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు వట్టిపోయి చేతికందొచ్చేదశలో ఉన్న పంటలు ఎండిపోతున్నడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొండ్రెడ్డి చెరువు గ్రామానికి చెందిన రైతు చెరుకు కనకయ్య తనకున్న రెండు ఎకరాలలో వరి చేను సాగు చేశాడు. భూగర్భ జలాలు అడగండి పోయి బోరు వట్టిపోయి పంట చేతికి వచ్చే సమయానికి బోరు బావి పూర్తిగా ఎండిపోయే దశకు చేరుకుంది. చేతికందొచ్చే పంటను కాపాడుకోవడానికి గత మూడు రోజుల నుంచి ట్యాంకర్ తో నీళ్లను వదులుతున్నాడు. 60 వేలు అప్పు చేసి పెట్టుబడి పెట్టి సాగు చేసిన రెండు ఎకరాల వరి చేనును మూడు ట్యాంకర్లతో తో రోజుకు రూ.5 వేలు వెచ్చించి రోజు 10 ట్యాంకర్ల నీళ్ల ఆరుతడిగా నీళ్ల వదులుతూ చేనును కాపాడుకుంటున్నాడు. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన వరి చేనుకు ఇంకా 15 రోజులు నీళ్ళు అందితేనే పంట చేతికి వస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం.



తుర్కపల్లి ,మార్చి 30 ప్రభాతవా ర్త

రోటరీ క్లబ్ వారి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ మంజుషారాణి అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సహకారంతో సైకిల్ లను పంపిణీ చేశారు. వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న శ్రీనివాసపురం, కొండాపురం, రామ్ శెట్టిపల్లి, తిరుమలపురం గ్రామాల నుండి సుమారు మూడు నుంచి ఐదు కిలోమీటర్లు రోజు విద్యార్థులు నడుచుకుంటా పాఠశాలకు వచ్చి చదువుకుంటున్నారని వారి యొక్క ఇబ్బందులను గ్రహించి పాఠశాలకు 15 సైకిళ్లను అందజేయడం హర్షనీయమని అన్నారు ,రాబోవు కాలంలో పాఠశాలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేయాలని కోరారు. బాల కోటిరెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా 22 దేశాల్లో సేవలను అందజేస్తున్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన సైకిళ్లను విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. రాబోవు కాలంలో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రోటరీ క్లబ్ వాళ్లను ఆదర్శంగా తీసుకొని ఆ విధంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా తయారు కావాలని అన్నారు. జిల్లా సీఎంవో పెసరు లింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ నుండి పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలైన అందజేస్తామని అన్నారు. రోటరీ క్లబ్ భువనగిరి అధ్యక్షుడు పలుగుల ఆగేశ్వరరావు మాట్లాడుతూ తాను చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు రోటరీ క్లబ్ ద్వారా సైకిళ్లను అందించడం ఆనందంగా ఉందని అన్నారు. తాను చదువుకున్న రోజుల్లో పాఠశాలకు రావడానికి అనేక ఇబ్బందులు పడ్డామని, ఆ ఇబ్బందులు ఇప్పటి విద్యార్థులు పడకూడదనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ తరఫున సహాయాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రాబోవు కాలంలో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పి బాలమణి, రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు కళ్యాణ్ పంగులూరి ,గ్రామ సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, ఝాన్సీ ప్రేమానంద జూబ్లీహిల్స్ సెక్రెటరీ లక్ష్మి వీసిరెడ్డి, భువనగిరి సెక్రటరీ తవిటి వెంకటనారాయణ ,తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ,నాగరాజు కాచారం, ఉప సర్పంచ్ బాల నరసయ్య ,వార్డు సభ్యులు, ఎన్నిక అధ్యక్షుడు కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి ఫాస్ట్ అధ్యక్షుడు కరిపే నర్సింగరావు, వేమూరి అశోక్ కుమార్ గౌడ్, బాలేశ్వర్ ,భాస్కరరావు ,పాండరీనాథ్, దేవేంద్ర చారి, గ్రామస్తులు సింగం వెంకటేశం, సూరంపల్లి మురళి ,టి .రవి, పలుగుల మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్

రాజాపేట మార్చి 30 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లుల మంజూరి కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం ఉదయం రాజపేట మండలంలోని పలువురు మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపురం మాజీ సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి బేగంపేట మాజీ సర్పంచ్ పంబ కరుణాకర్ లను అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం న్యాయం కాదని, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ లు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం అన్నారు.

# పబ్బోజుకు గ్లోబల్ నారీ సేవా శిరోమణి పురస్కారం



రాజాపేట మార్చి 30 ప్రభాతవా

రాజాపేటకు చెందిన ప్రముఖ గాయని పబ్బోజు శోభారాణికి గ్లోబల్ నారీ సేవా శిరోమణి పురస్కారం లభించింది. హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ యోగా అకాడమీ చైర్మన్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో, సినీ ప్రముఖులు రాజకీయ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని శోభారాణి చెప్పారు.

# పోగొట్టుకున్న ల్యాప్ ట్యాప్ అప్పగింత



రాజాపేట, మార్చి 30 ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సులో మర్చిపోయిన ల్యాప్ ట్యాప్ ను తిరిగి ప్రయాణికుడికి ఆర్టీసీ అధికారుల అప్పగించారు. యాదగిరిగుట్ట డిపో బస్సు రాజాపేటకు వెళ్తున్న ఓ ప్రయాణికుడు బస్సు ఎక్కి కాల్వపల్లి టికెట్ తీసుకున్నాడు. కాగా బస్సు దియే క్రమంలో తన ల్యాప్ ట్యాప్ బ్యాగును బస్సులోనే మరిచిపోయాడు. ప్రయాణికుడు ఆందోళన చెందుతుండడంతో తోటి ప్రయాణికులు ఈ విషయం ఆర్టీసీ సీఐ ఇస్తారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఆయన డ్రైవర్ చంద్రశేఖర్, కండక్టర్ జ్ఞానేశ్వర్ లకు అప్రమత్తం చేయగా, బస్సులో ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకొని ప్రయాణికునికి అప్పగించారు.ల్యాప్ ట్యాప్ బ్యాగ్ అప్పగించిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లకు అధికారులకు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపాడు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలి

తుర్కపల్లి, మార్చి 30 ప్రభాతవార్త



పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ధోనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో 130 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకల శ్రీను, వార్డు సభ్యులు, ఎల్ ఎస్ ఏ శేఖర్ వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర ,శంషాద్దీన్ బైఫ్ పెండెం ప్రవీణ్ ,గోపాలమిత్రలు హర్ష, మహేష్ ,బాలేష్, రైతులు పాల్గొన్నారు




# యాదగిరిగుట్ట దేవస్థానం హుండీ లెక్కింపు

యాదగిరిగుట్ట మార్చి 30 (ప్రభాత వార్త):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో వివిధ విభాగాల నుంచి వచ్చిన 20రోజుల హుండీ ఆదాయం 1,52,01,420. (ఒక కోటి యాభై రెండు లక్షల ఒక వేయి నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే ) ఆదాయం వచ్చిందని దేవస్థానం అధికారులు తెలిపారు. మిశ్రమ బంగారం: 54 గ్రాములు (యాభై నాలుగు గ్రాముల ఐదు వందల మిల్లీ గ్రాములు మాత్రమే ) మిశ్రమ వెండి: 2700 (రెండు కిలోల ఏడు వందల గ్రాములు మాత్రమే) వచ్చిందని దేవస్థానం అధికారులు తెలిపారు. అలాగే వివిధ దేశాల నుంచి అమెరికా 248 డాలర్లు,ఇంగ్లాండ్ 15పౌండ్స్,కెనడా 10 డాలర్స్, దిరామ్స్ 60,నేపాల్ 10, ఆస్ట్రేలియ 55,రియాల్ 201/2, వియ త్నాం 2,000 మలే షి యా 1, థాయ్‌లాండ్ 220, సింగపూర్ 27, టాంజానియా 20,000, సౌదీ అరేబియన్ 50, ఖతార్1,న్యూజిలాండ్ 20, యూరో10, వంటి కరెన్సీ వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్, డీఈవో దూర్భాల భాస్కర్ శర్మ, ఏ ఈ ఓ రఘు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న అయోధ్యరెడ్డి

యాదగిరిగుట్ట మార్చ్ 30, (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహాస్వామీ దేవస్థానంలో సోమవారం ఉదయం సమాచారం హక్కు శాఖ కమిషనర్ అయోధ్య రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికి గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధికారులు ఏఈఓ రఘు, అర్చకులు సురేంద్రా చార్యులు, నరేష్ కుమారచార్యులు, అధికారులు చంద్రమోళి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి కమిటీ ఏర్పాటు

. రాజాపేట, మార్చి 30 ప్రభాతవా

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఇంజ హేమలత ఆధ్వర్యంలో దళిత హక్కుల పోరాట సమితి బొమ్మలరామారం మండల కమిటీ ఏర్పాటు జరిగింది. సోమవారం ఆమె వివరాలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైనట్లు చెప్పారు. మండల కమిటీ సభ అధ్యక్షులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి ఉద్యమరి నరేందర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఉపాధ్యక్షులు మైలారం రాజు లు హాజరయ్యారు. పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం, కోశాధికారి నల్లగొండ బాలస్వామి, సహాయ కార్యదర్శి కొండమడుగు బాలయ్య కమిటీ సభ్యులు మైలవరం నరసింహ కీసర యాదగిరి తదితరులు కుడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ గ్రామాలలో కమిటీలు జరపాలని యాదాద్రి భువనగిరి జిల్లా మోతుక్కూర్ పట్టణములో జిల్లా మహాసభకు కమిటీ సభ్యులు హాజరుకావాలని సభ్యత్వము చేర్పించాలని కమిటీ సమావ్నేశ లో కోరారు. కార్యక్రమంలో మోత్కూరులో జరిగే జిల్లా మహాసభ కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.

# ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి

కె నరసింహ జిల్లా,ఎస్పి

.సూర్యాపేట, మార్చి 30, (ప్రభాతవార్త):



పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు

## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

సూర్యాపేట, మార్చి 30, తర్వాత వార్త:



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు..సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 33 దరఖాస్తులు, డి ఆర్ డి ఏ 6, డి పి ఓ 5, డి డబ్ల్యూ ఓ 5, మిగిలిన 29 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె సీతారామా రావు, సీఈఓ జిల్లా పరిషత్ శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, ఇతర జిల్లా

## రూ.107.30 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

ఆదాయ వనరుల పెంపుతోనే పట్టణాభివృద్ధి సాధ్యం.

మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత.

సూర్యాపేట, ప్రభాత వార్త :





సూర్యాపేట మున్సిపాలిటీ 202627 ఆర్థిక సంవత్సరానికి రూ.107.30 కోట్ల అంచనా బడ్జెట్‌ను రూపొందించి ఆమోదించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత తెలిపారు. నూతన పాలక మండలి ఏర్పడిన తర్వాత తొలి సమావేశంగా 202526 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్, 202627 ముసాయిదా బడ్జెట్ సమావేశాన్ని సోమవారం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన రూ.107.30 కోట్ల బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.పట్టణ అభివృద్ధి కోసం ఆదాయ వనరులను పెంపొందించడంతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా సహకరించాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఆదాయ వనరులను విస్తరించడం ద్వారానే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

### ఆదాయ అంచనాలు:

ఇంటి పన్నుల ద్వారా రూ.17.75 కోట్లు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ.6 కోట్లు, నాన్‌ట్యాక్స్ ఆదాయం (అద్దెలు) ద్వారా రూ.2.04 కోట్లు, పరిశుభ్రత విభాగం ద్వారా రూ.1.11 కోట్లు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ.15.68 కోట్లు, ఇంజినీరింగ్ విభాగం ద్వారా రూ.3.30 కోట్ల ఆదాయం రానుందని వివరించారు. అదనంగా డిపాజిట్లు, రుణాల రూపంలో రూ.110 కోట్లు, నాన్‌ప్లాన్ నిధులు రూ.6.20 కోట్లు, ప్లాన్ నిధులు రూ.51.70 కోట్లు, ఇతర నిధులు రూ.2.40 కోట్లు కలిపి మొత్తం రూ.107.30 కోట్ల బడ్జెట్ రూపొందించామని తెలిపారు.

### ఖర్చుల కేటాయింపులు:

సిబ్బంది వేతనాలకు రూ.14.20 కోట్లు, పారిశుధ్య నిర్వహణకు రూ.5.22 కోట్లు, విద్యుత్ చార్జీలకు రూ.3.44 కోట్లు, రుణాల చెల్లింపులకు రూ.4.06 కోట్లు, గ్రీన్ బడ్జెట్‌కు రూ.4.59 కోట్లు, ఇంజినీరింగ్ విభాగ నిర్వహణకు రూ.4.45 కోట్లు, సాధారణ పరిపాలనకు రూ.2.19 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా పట్టణ ప్రణాళిక విభాగ ఖర్చుకు రూ.7.50 లక్షలు, ప్రజా సౌకర్యాల కోసం రూ.65.73 లక్షలు, అభివృద్ధి పనులకు రూ.4.45 కోట్లు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్‌గా రూ.2.55 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. డిపాజిట్లు, రుణాల చెల్లింపులకు రూ.1.10 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రానున్న నాన్‌ప్లాన్ గ్రాంట్ కింద రూ.6.20 కోట్లు, ప్లాన్ గ్రాంట్ కింద రూ.24.60 కోట్లు, ఇతర నిధుల కింద అభివృద్ధి పనులకు రూ.29.50 కోట్లతో మొత్తంగా రూ.107.30 కోట్లు కేటాయించడం జరిగిందని ఆమె వివరించారు.మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం ఎక్కువగా సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లులు, పరిశుభ్రత, నీటి సరఫరా, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు ఖర్చవుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అదనపు ఆదాయ వనరులను గుర్తించడం అత్యవసరమని సూచించారు.

### పట్టణ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలి :

పట్టణాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఇంటి పన్నులు, నీటి బిల్లులు సమయానికి చెల్లించడం ద్వారా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. అక్రమ నిర్మాణాలను నియంత్రించడం, మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడం ద్వారా కూడా ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు.అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల సమస్యలను చైర్‌పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎం.డి. షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంతరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

తుంగతుర్తి . మార్చి 30. ప్రభాతవార్త

అసెంబ్లీ ముట్టడి కి వెళ్ళబోతున్న బిఆర్ఎస్ మలిదశ ఉద్యమకారులను ముందస్తుగా సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నాయకుడు తెలంగాణ జానీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని తెలంగాణ మలి దశ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి శాంతియుతంగా వెళ్లబోతున్న ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. అరెస్టు అయిన వారిలో సంతోష్ వెంకన్న నాగమల్లు లు ఉన్నారు.



# సూర్యాపేట వార్త

## పౌర హక్కుల దినోత్సవం

తిరుమలగిరి మార్చి 30 ప్రభాతవార్త.



ప్రతి మనిషికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కలగాలి అనే గొప్ప లక్ష్యంతో సోమవారం నాడు పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటాము. వెలిశాల గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ అన్నారు రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను గౌరవించడం మాత్రమే కాదు, ఇతరుల హక్కులను కూడా కాపాడడం మనందరి బాధ్యత. ఆమె చెప్పారుసమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను పాటిస్తూ సమాజాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం మన చేతుల్లోనే ఉంది. ప్రతి పౌరుడు చైతన్యవంతుడిగా మారి తన హక్కులను వినియోగించుకుంటూ, తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తే దేశం మరింత బలపడుతుంది. ఆమె చెప్పారు. హక్కులు తెలుసుకుందాం బాధ్యతలు నెరవేర్చుకుందాం సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజిత్ రెడ్డి విలేజ్ ఆఫీసర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోరెల్ల దాసు వర్ధంతి



తిరుమలగిరి మార్చి 30 ప్రభాతవార్త.

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు,వీర తెలంగాణ విప్లవ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పోరెల్ల దాసు 8వ, వర్ధంతి కార్యక్రమం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరెల్ల చిత్రపటానికి పలువురు పుష్ప గుచ్చాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి గుమ్మడి వెల్లి ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ, 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలకు తెగించి తన యవ్వన జీవితమంతా పేద ప్రజల కోసం ధారపోసిన ధీశాలి పోరెల్ల దాసు అని అన్నారు. సూర్యాపేట తుంగతుర్తి ప్రాంతంలో దొరలు పెత్తందారులు నైజాం రజాకార్లు, యునియన్ సైన్యాల దోపిడీ దౌర్జన్యాలు, భూస్వామ్య గూండాల, అరాచకాలను,దురాగతాలను ఎదిరించి ఆంధ్ర మహాసభ, ఎర్రజెండా పిలుపు అందుకొని స్వతంత్ర పోరాటంలో , తెలంగాణ సాయుధ పోరాటంలో ముందున్నారన్నారు. వెట్టి చాకిరీ నుండి పేద ప్రజలను రక్షించేందుకు వెన్ను చూపని పోరాటాలు చేశారన్నారు. పోరాట విరమణ అనంతరం తొండ గ్రామానికి 26 సం. లు. సర్పంచుగా,మరో ఆరు సంవత్సరాలు తిరుమలగిరి మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికై ప్రజా సేవకే అంకితమైన నిఖార్సైన జనం నాయకుడుగా పేరు ప్రతిష్టలు గడించిన నిస్వార్థ జీవి అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొత్త గట్టు మల్లయ్య, సీపీయం సీనియర్ నాయకులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, ఆకుల సోమయ్య, బూర్గుల ప్రభాకర్,మండల నాయకులు లక్ష్మి , యం సీపీఐ నాయకులు రమేష్, చేను శ్రీనివాస్, నాగార్జున, పోరెల్ల లక్ష్మయ్య, కిష్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రాచకొండలో రిజర్వాయర్ కు డిపిఆర్ సిద్ధం చేయాలి

సంస్థాన్ నారాయణపురం, మార్చి 30 ప్రభాతవార్తా



రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి సంస్థాన్ నారాయణపురం మండలాలకు సాగునీరు అందించే డీపీఆర్ వెంటనే సిద్ధం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలంటూ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో పాటు నీటిపారుదల నిపుణులు రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు కు సాగునీరు కోసం సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందని, ఎస్ ఎల్ బి సి డిండి లిఫ్టు కోసం సిపిఐ పోరాటంతోనే ముందడుగు పడిందన్నారు. కానీ ప్రభుత్వాలు పాలకులు మారిన ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్ట్ పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. నియోజకవర్గంలోని పంట పొలాలకు ట్రాక్టర్ల ద్వారా సాగునీరు అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్, ఫార్మా కాలుష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దశాబ్దాలుగా విషపు నీరుతో ఇబ్బందులు పడుతూ నియోజకవర్గ ప్రజలు ఇక్కడ పుట్టడమే తాము చేసిన నేరమా అని ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తున్న నేటికీ ఇంకా పాలకులు సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రాజెక్టులు పూర్తికాకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కేసీఆర్, కాళేశ్వరాన్ని పూర్తి చేశారని రెండో దశాబ్దాలు దాటిన ఎస్ఎల్బిసి ని పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే సాగునీరు సమస్య తీరుతుందని అనుకున్న నేటికీ ఆ పరిష్కారం దొరకలేదని, కెసిఆర్ కుర్చీ వేసుకుని కూర్చొని శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేస్తానని నేటికీ అతిగతి లేదని అన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలకు ప్రాజెక్టుల కోసం భూసేకరణలో కూడా తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గతంలో డిండికి నీరు వచ్చే ప్రణాళిక లేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమేర సమీక్ష జరిపిన ఏదుల్ల నుండి నీటిని తీసుకువచ్చేలాగా ప్రణాళిక సిద్ధం చేశారని, కానీ డిండికి 440 మీటర్ల ఎత్తు నిర్ణయించడం అన్యాయమని ఇది ప్రభుత్వ కుట్ర అని ఆయన విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాకు సాగునీరు అందించేందుకు 436 మీటర్ల నిర్ణయించి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గంకు నీరు అందించే డిండి ప్రాజెక్టుకు మాత్రం 440 మీటర్ల ఎత్తు నిర్ణయించడం సరికాదని అన్నారు. దేవరకొండ, మునుగోడు నియోజక వర్గాలకు అన్యాయం చేసేలా ఈ ప్రణాళిక ఉందని దీన్ని నియోజకవర్గ ప్రజలు క్షమించరని అన్నారు. రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి శివన్న గూడెం నుండి లిఫ్ట్ ద్వారా ఈ రిజర్వాయర్ కు నీటిని తరలించి మండలానికి సాగునీరు అందించాలని దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు లేని నియోజకవర్గం ఏదైనా ఉందంటే అది మునుగోడు మాత్రమేనని అన్నారు. ఇంకా నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఆయన హెచ్చరించారు. నీటిపారుదల రిటైర్డ్ ఇంజనీరింగ్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేసిన నారాయణపురం మండలంలోని అన్ని గ్రామాలకు నీరు అందించే ఏర్పాటు సాధ్యం కాదని, అందుకోసం రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి చౌటుప్పల్, నారాయణపురంతో పాటు వివిధ మండలాలకు కూడా సాగునీరు అందించవచ్చని సూచించారు. ఇందుకోసం ఇప్పటికే మూడు ప్రాంతాలలో 10 టిఎంసి ల నీటి నిలువ సామర్థ్యంతో డి.నాగారం, దండుమైలారం, ఆరుట్ల ప్రాంతాలలో రిజర్వాయర్ ఏర్పాటుకు ఓ ప్రణాళికను తయారు చేశానని ప్రభుత్వం ఇందుకు ముందుకు వస్తే తాము సహకరిస్తామంటూ తెలిపారు. పాలమూరు రంగారెడ్డి నుండి నీటి తరలింపునకు జరుగుతున్న అన్యాయంపై మొదటగా తానే జనాలకు వివరించడంతో ప్రస్తుతం అది అర్థం చేసుకొని పోరాటాలు కొనసాగిస్తున్నారన్నారు. రాచకొండ రిజర్వాయర్ సాధించేందుకు కూడా ప్రజలంతా స్వచ్ఛందంగా పోరాటం చేసి సాధించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనబోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు, పార్టీ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఏడో వార్డులో కొత్త పైపులు ఏర్పాటు చేసిన కౌన్సిలర్

తిరుమలగిరి మార్చి 30 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ ఏడవ వార్డులో వార్డు వికాస్ నగర్ (షాపింగ్ మాల్ వెనకాల గతం లో వాటర్ పైపు లైన్ కనెక్షన్ లేక వికాస్ నగర్ లో వాటర్ లేక ప్రజలు చాలా ఇబ్బది ఎదురుకున్నారు. ఈ సమస్య తెలుసుకున్న ఏడవ వార్డు కౌన్సిలర్ బత్తుల. శ్రీనివాస్ నూతనంగా వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేయించి నీటి కొరత లేకుండా చేయించారు. ఈ కార్యక్రమం లో పేరాల నరేష్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సర్పంచుల ఫోరం మండల కమిటీ ఎన్నిక



తుంగతుర్తి . మార్చి 30. ప్రభాతవార్త

సర్పంచ్ ల ఫోరం మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా కుంచాల శ్రీనివాస్ రెడ్డి , అధ్యక్షుడుగా సభావత్ బికోజి ,ఉపాధ్యక్షుడిగా కలకోట్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా మోర సంధ్య బిక్షం ,కార్యదర్శిగా సాయిబాబా ,కోశాధికారిగా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,

# వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట రాంరెడ్డి

చౌటుప్పల్ , మార్చి 30 ప్రభాతవార్త



గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన సంక్షేమ నిధులను సక్రమంగా ఖర్చు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం నేలపట్ల ఎస్సీ హాస్టల్లో మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి పర్యవేక్షణలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా నేలపట్ల లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ అంతటా కలియతిరిగి విద్యార్థుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి దిశానిర్దేశం చేశారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. హాస్టల్ వార్డెన్ కె. సుధాకర్ కు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డైనింగ్ హాల్, బాత్‌రూమ్‌లు మరియు ఆవరణను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పర్యవేక్షణలో భాగంగా త్రాగునీటి సౌకర్యం, స్టోర్ రూమ్, రికార్డ్ గదులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పర్యవేక్షణలు కొనసాగుతాయని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అక్రమ అరెస్ట్ లు సరికాదు



సూర్యాపేట, మార్చి 30, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరుతూ ఈరోజు తెలంగాణ ఉద్యమ సంఘాలు ఈరోజు అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇచ్చిన సందర్భంగా, ఈరోజు నాటి తెలంగాణ విద్యార్థి నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ అనంతుల మధు, నాయకులు భాషిపంగు సునీల్, ఏనిగా సంతోష్ రెడ్డి, భూక్యా నాగు నాయక్ లను ఈరోజు చివ్వేంల శ్రీ. మహేష్ ముందస్తు అక్రమ అరెస్ట్ చేసి, చివ్వేంల పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా అనంతుల మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న నేటికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారులు అసెంబ్లీ ముట్టడి కి పిలుపు నిస్తే, హామీలను అమలు చేసే ప్రక్రియ పై నోరు మెదపని రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ఉద్యమకారులను ముందస్తు అక్రమ అరెస్ట్ లు చేయడం సరికాదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ, తక్షణమే చట్ట పరమైన సబ్ కమిటీ వేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ ముందస్తు అరెస్ట్ లలో చివ్వేంల శ్రీ. మహేష్, శ్రీ. 2 రత్నం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామానికి దాహార్తిని తీర్చే బోర్లను తొలగించవద్దు

తుంగతుర్తి. మార్చి 30. ప్రభాతవార్త

గ్రామానికి ఏళ్ల తరబడి తాగునీటిని అందిస్తున్న బోరులను రోడ్డు విస్తరణ పేరుతో తొలగించవద్దని సర్పంచ్ , గ్రామ పాలకవర్గం జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్ సోమవారం గ్రీవెన్స్ డే లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నుంచి వెంపటి, మానపురం గ్రామాల మధ్య రోడ్డు విస్తరణ లో భాగంగా వెంపటి గ్రామానికి మంచినీటిని అందించే ప్రధాన జీవనాధారమైన బోరులు రోడ్డు పక్కనే ఉండడంతో సదరు కాంట్రాక్టర్ వాటిని తీసివేయాలని సూచించగా వాటిని తొలగించవద్దని అన్నారు ముఖ్యంగా వేసవి కాలంలో ఈ బోరు ద్వారా వందలాది కుటుంబాలు నీటిని పొందుతున్నాయని తెలిపారు.రోడ్డు వెడల్పు పనులు అవసరమే అయినప్పటికీ, ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఈ బోరులను కాపాడాలని, అవసరమైతే రోడ్డు మార్గంలో స్వల్ప మార్పులు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## ఐ యన్ టి యు సి మండల అధ్యక్షుడు గా షేక్ రియాజ్

పాలకీడు మార్చి 30, ప్రభాతవార్త



పాలకవీడు ఐయన్ టియుసి మండల అధ్యక్షులుగా షేక్ రియాజ్ నియామకం. భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరా శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కూమార్ రెడ్డి అదేశానుసారం ఐ యన్ టి యు సి రాష్ట్ర ప్రదాన కార్యదర్మి యరగాని నాగన్న గౌడ్, కోమటికుంట గ్రామానికి చెందిన షేక్ రియాజ్ ను పాలకీడు మండల ఐ యన్ టియు సి అధ్యక్షులు గా నియమిస్తూ ఉత్తర్వులు జారిచేయడం జరిగినది. ఇట్టి నియామకం ఈ రోజు నుండి అమలులోకి వచ్చును కావున శుభాక్షాంక్షలు తెలుపుతూ. మీ ప్రాతంలో ఐ యన్ టి యు సి యూనియన్ ను అభివృద్ధికి కృషి చేస్తారని సంఘటిత అసంఘటిత కార్మికులకు న్యాయమైన డిమాండ్ల సాధనకై పోరాటాలు చేయించి సభ్యత్వం పెంపొదిస్తారని నియామకం చెయ్యటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐ యన్ టి యు సి యూనియన్ జిల్లా నాయకులు సైదానాయక్ నియోజకవర్గ అధ్యక్షులు, బెల్లం కొండ గురవయ్య .కోమటికుంట సర్పంచి సునీత లక్ష్మణ్ నాయక్ ఉప సర్పంచి మాధవి బుచ్చయ్య కోమటికుంట గ్రామ శాఖ అధ్యకులు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన కాకుమాని 31న పదవీ విరమణ సన్మాన సభ

మేళ్ళచెరువు మార్చి 30 ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఇన్చార్జి మండల విద్యాధికారిగా పనిచేస్తున్న కాకుమాని వెంకటరెడ్డి ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందు తున్నారు. స్థానిక కస్తూరీ వెంకటేశ్వర కళ్యాణ మండపములో సన్మానసభ ఏర్పాటు చేసారు. విద్యారంగములో 36సం.ల 6నెలలు శ్రద్ధగా పనిచేసి వేలాదిమంది విద్యార్థులను తీర్చి దిద్దారు. తొలుత 1989లో కొత్తగూడెం, మల్లారెడ్డిగూడెం తదుపరి మర్రి గూడెం, గుడిబండ, కొండాపురం, కాపుగల్లు, గణపవరం పాఠశాలలో విద్యాభి వృద్ధికి పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు. బంధుమిత్రులు, తనతో పనిచేసిన సహచర ఉపాధ్యాయులు ప్రతిఒక్కరు పదవీ విరమణ సభలో పాల్గొని అతిధ్యం స్వీకరించాలని విజ్ఞప్తి చేసారు.

## పాలకీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల ఆందోళన

పాలకీడు మార్చి 30, ప్రభాతవార్త



పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించి ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సోమవారం పాలకీడు మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ముందు ఆశా వర్కర్లు నల్లబ్యాడ్జీలు ధరించి,భైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతున్న ఆశ వర్కర్లకు ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశ వర్కర్లను రాత్రి రాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించడం చాలా బాధాకరమన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన కోరికలను నెరవేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఏకాదశ రుద్రాభిషేక ములు

మేళ్ళచెర్వు మార్చి 30 ప్రభాతవార్త:

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభి షేకములు, బిల్వఅర్చనలు, పంచామృత అభిషేకములు, నందీశ్వరునికి విశేషఅర్చనలు, ఆరాధనలు, మహాలింగార్చన, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఛైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆదివరాహ లక్ష్మీనరసింహ స్వామి తిరుకళ్యాణానికి మంత్రికి ఆహ్వానం

హుజూర్ నగర్ రూరల్,మార్చి 30 ,ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మండలం బూరుగడ్డలోని శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని పౌరసరఫరాల నీటిపారుదల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పాలకవర్గ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. సోమవారం మంత్రి నివాసములో ఆయనను కలిసి ఏప్రిల్ 2 న జరగనున్న స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిదిగా హాజరవ్వాలని కోరారు . కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యరగాని బిక్షం , హుజూర్ నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు , మార్కెట్ కమిటీ ఛైర్మన్ అరుణ్ కుమార్ దేశముఖ్ , గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు , దర్మకర్తలు సతీష్ ,గ్రామ పెద్దలు మేకపోతుల వెంకయ్య ,యరగాని మట్టపల్లి ,ఆలయ ఈవో పాల్గొన్నారు .

## మలిదశ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు

గరిడేపల్లి,మార్చి 30, ప్రభాతవార్త :



మలిదిశ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం పోలీసులు ఉద్యమకారులను, మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టు చేశారు.సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు పిడమర్తి అంజి,మాజీ సర్పంచులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అభివృద్ధి పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపుతో వ్యవహరిస్తుందని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెనోపిస్టులో ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, 25 వేల పెన్షన్ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇచ్చి ఉద్యమ కారుల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని మాయ మాటలు చెప్పి ఉద్యమకారులను మోసం చేసిందని వారన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి తెలియజేయడం కోసమే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు .కార్యక్రమంలో కీత రామారావు, మన్సూర్ ఆలీ, రాజమల్లు, మామిడి వెంకటేశ్వర్లు, కీత నాగరాజు,నగేష్,చిట్యాల లింగయ్య, కాశి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవాలయ హుండీ ఆదాయం 1,53,510

చిట్యాల, మార్చి 30, ప్రభాతవార



స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత ఏడాది మార్చి 29 నుండి ఇప్పటివరకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 1,53,510 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఎండోమెంట్ జిల్లా అధికారి చింతల పూర్ణచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండె బోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, బొబ్బల సందీప రామ్ రెడ్డి, ఏర్పుల పరమేష్ దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, నాగిళ్ళ సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగ స్వామి, జిట్టా సాయిలు, అర్చకులు గోవింద్ మిశ్రా, జిపిఓ ముజీఫ్ రహమాన్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ పి రమాదేవి, భక్తులు రేగొండ వేణుమాధవ్, దోర్నాల మంజుల, చందా నాగలక్ష్మి, స్వప్న, మిట్టపల్లి జ్యోతి, పుష్ప, రజిత, సునీత, దీపారాణి, గురిజ పద్మ, అక్షిత పాల్గొన్నారు.

## ఎంజీయూలో మెగా జాబ్ మేళా...

పోస్టర్ ఆవిష్కరణ



**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 30** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 4వ తేదీన ఏర్పాటు చేయనున్న తలపెట్టిన జాబ్ మేళా పోస్టర్ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సోమవారం ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొననున్నట్లు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా. హరీష్ కుమార్ తెలిపారు. ఐటీ, ఫార్మా, అగ్రికల్చర్ మరియు బ్యాంకింగ్ రంగాలలో సుమారు 1500 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమో, ఇంజనీరింగ్,బీఎస్సీ అగ్రికల్చర్, బీకాం, బీఫార్మ, ఎంబీఏ, ఎంసీఏ,ఎం ఎస్ సి, డిగ్రీ చివరి సంవత్సరం అభ్యర్థులు సైతం పోస్టర్లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో రిజిస్ట్రేషన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావచ్చు అని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 7095922360, 9989260671, 9502771776, 9642676777, 9704810880 సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా హరీష్ కుమార్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య రేఖ,ఐ క్యూ ఏ సి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, డా నీలకంఠం శేఖర్, నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, వెంకట్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన సర్పంచ్

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 30



మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకుట్ల రాములు అనారోగ్యంతో అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి నవీన్ రెడ్డి, వాటి సభ్యులు ఖమ్మంపాటి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, రాజు, శివ, స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

ప్రజావాణిలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, ప్రతి వినతిపై సమయపాలనతో స్పందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూసంబంధిత సమస్యలు, నివాస గృహాల కేటాయింపు, పింఛన్లు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు వంటి అనేక అంశాలపై అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెంచే ముఖ్య వేదిక అని అన్నారు. ఈ వేదిక ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును గంభీరంగా పరిగణించి, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అర్జీలు కేవలం కార్యాలయాల్లో తిరుగుతూ ఆలస్యం కాకుండా, సంబంధిత శాఖల అధికారులు స్వయంగా బాధ్యత తీసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే, ప్రతి అర్జీపై నిర్దిష్ట కాలపరిమితి నిర్ణయించి, పరిష్కార స్థితిని పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని తక్షణమే క్లియర్ చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిరక్ష ్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 30 అర్జీలు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి అత్యధికంగా 25 ఉన్నాయి. భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్, భూ రికార్డుల సవరణలు, వారసత్వ సమస్యలు వంటి అంశాలపై ఎక్కువగా వినతులు వచ్చాయి. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించిన 2 అర్జీలు గ్రామీణ మౌలిక వసతులు, ఉపాధి హామీ పథకాల అమలు విషయాలకు సంబంధించి ఉన్నాయి. హౌసింగ్ శాఖకు చెందిన 2 అర్జీలు గృహాల కేటాయింపు, నిర్మాణాల్లో ఆలస్యాలపై ఉండగా, మున్సిపాలిటీకి సంబంధించిన 1 అర్జీ పట్టణ మౌలిక సదుపాయాలపై వచ్చింది. ప్రజల సమస్యలను విభాగాల వారీగా గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అర్థం చేసుకుని, వేగంగా పరిష్కరించడం ద్వారా పరిపాలనపై విశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సహా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని అధికారులు తెలిపారు

## తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో మేఘ హెల్త్ క్యాంపు

**తిరుమలగిరి మార్చి 30 ప్రభాతవార్త.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరుమలగిరి లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడును, ఈ హెల్త్ క్యాంప్ కు సూర్యాపేట గవ ర్నమెంట్ మెడికల్ కాలేజీ నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తున్నారని తిరుమలగిరి డాక్టర్ మల్లె లవందన తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.



**విభాగాల వారీగా సేవలు:**

ఆప్థమాలజీ కంటి వైద్యంబొక్కల ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ పెడియాట్రిక్స్ చిన్నపిల్లల స్పెషలిస్ట్ గైనకాలజీ మహిళలకు ప్రత్యేకంగా చూడబడును వీటితోపాటు డెంటల్ పండ్ల స్పెషలిస్ట్ వీటితోపాటు. జనరల్ మెడిసిన అన్ని రోగాలకు చూడబడును. ఈ అవకాశం మన తిరుమలగిరి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వారికి ఈ అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## భువనగిరిలో గ్రామీణ యువతకు ఉపాధి దారులు

**..స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు మరో కీలక ముందడుగు పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్‌లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సోమవారం ప్రారంభించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, కెనరా బ్యాంకు సహకారంతో ఈ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ యువత, ముఖ్యంగా మహిళలు తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష ్యం గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని తగ్గించి, స్వయం ఉపాధి ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం అని తెలిపారు. ఆర్‌సెటి ద్వారా అందిస్తున్న శిక్షణలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, స్వంత వ్యాపారాలను ప్రారంభించేందుకు మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు



కల్పించి, వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన మార్గనిర్దేశం, సాంకేతిక సహాయం అందిస్తామని కలెక్టర్ వివరించారు. శిక్షణ మాత్రమే కాకుండా, శిక్షణ అనంతర అనుసరణ (ఫాలోఅప్) కూడా నిర్వహించడం ద్వారా యువతను స్థిరమైన ఉపాధి వైపు తీసుకెళ్లడమే లక్ష ్యమని పేర్కొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రంలో విభిన్న రంగాలకు సంబంధించిన నైపుణ్య శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. సెల్‌ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ !! వీడియోగ్రఫీ, ఎలక్ట్రికల్ హోమ్ వైరింగ్, ప్లంబింగ్, టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ వంటి కోర్సులు యువత అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని చెప్పారు. ఈ శిక్షణల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించి, స్వయం ఉపాధి రంగంలో స్థిరపడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఆర్‌సెటి డైరెక్టర్ కిషన్ భుక్య మాట్లాడుతూ శిక్షణ పొందే వారికి అనుభవజ్ఞులైన ద్వారా ప్రాయోగిక (ప్రాక్టికల్) శిక్షణ అందించబడుతుందని చెప్పారు. శిక్షణ కాలంలోనే వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, ఖాతాల నిర్వహణ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పంకజ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాటూరి వంశీ, డీపీఎం శ్రీనివాస్, జేడీఎం రాజు, ఇతర బ్యాంకు ప్రతినిధులు, అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కేంద్రం ద్వారా జిల్లాలోని గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది

## డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలు జరగవు

**తుంగతుర్తి . మార్చి 30. ప్రభాతవార్త :**




ప్రతి ఒక్కరు సురక్షి తంగా గమ్యం చేరే విధంగా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సీఐ నరసింహారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ పై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు .ద్విచక్ర వాహనంపై కూర్చునేవారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత నియమాల పట్ల ,సురక్షి త ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల ,అవగాహన కలిగి ఉండాలని అన్నారు .ప్రతి ప్రయాణం సురక్షి తంగా గమ్యం చేయడమే లక్ష ్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల ,జాగ్రత్తలు పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రజలు వాహనదారులు ఈ విషయాలను గమనించాలని కోరారు. వాహనాలు నిదానంగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్ పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం చేయాలి

**సూర్యాపేట, మార్చి 30 (ప్రభాత వార్త) :**

వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడంలో మున్సిపల్ పాలక మండలి కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదాయ వనరులు పెంచి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, పన్నులు, బిల్లుల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. సోమవారం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం 202526 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 202627 ముసాయిదా బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం మున్సిపల్ పాలక మండలి బాధ్యత అని పేర్కొన్నారు. నూతన పాలక మండలి తొలి సమావేశంలోనే రూ.107.30 కోట్లతో బడ్జెట్ రూపొందించడం అభినందనీయమన్నారు. బడ్జెట్ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించి పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించిన కలెక్టర్, మున్సిపాలిటీకి రావలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లులు, ఇతర బకాయిల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచి సమయానికి చెల్లించేలా ప్రోత్సహించాలన్నారు. అక్రమ భవన నిర్మాణాలను అరికట్టి, మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షి ంచడంపై దృష్టి సారించాలని, గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీ సాధించిన గుర్తింపును తిరిగి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, వైస్ చైర్‌పర్సన్ ఎం.డి. షఫీ ఉల్లా, కమీషనర్ సి.హెచ్. హనుమంతరెడ్డి, మున్సిపల్ పాలక మండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు



## ఎట్టకేలకు డిఇఓ బదిలీ.. ఫలించని పైరవీలు ..

## యాదగిరిగుట్ట డీఈఓను వేములవాడకు బదిలీ

యాదగిరిగుట్ట మార్చి 30 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గత కొద్దిరోజులుగా సంచలనంగా మారిన డీఈఓ బదిలీ వ్యవహారానికి చివరగ ముగింపు పలుకుతూ, ప్రస్తుత డీఈఓను వేములవాడకు బదిలీ చేస్తూ ప్రభుత్వం అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో బదిలీని ఆపించేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ పైరవీలు, రాజకీయ సిఫార్సులు, మధ్యవర్తుల సమాలోచనలు ముమ్మరం అయ్యాయన్న ప్రచారం మధ్య, చివరకు దేవాదాయ శాఖ నిర్ణయం వెలువడటం గుట్టలో హాట్ టాపిక్‌గా మారింది. పైరవీలు.. కానీ ఫలితం లేదు?డీఈఓ బదిలీని ఆపేందుకు అధికారులు, అర్చక వర్గాలు, ముమ్మరంగా పైరవీలు చేసినట్టు ప్రచారం బలంగా వినిపించిన విషయం తెలిసిందే. రాజకీయ నేతల చుట్టూ ప్రదక్షిణాలు,మధ్యవర్తుల సమాలోచనలు ఈ మొత్తం వ్యవహారం గుట్టలో తీవ్ర చర్చకు దారితీసింది.అయితే ఈ ప్రయత్నాలన్నీ చివరికి ఫలించలేదన్న అభిప్రాయం ఇప్పుడు స్థానికంగా గట్టిగా వినిపిస్తోంది. కొత్త డీఈఓగా వేములవాడ నుంచి వచ్చిన నవీన్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీతో పాటుగుట్టలో కొత్త డీఈఓ నియామకం అయినా నేపథ్యంలో,ఇప్పటివరకు కొనసాగిన పరిపాలనా విధానాలు, అంతర్గత సమీకరణాలు, మారే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రత్యేకంగాటెండర్లు,పరిపాలనా నిర్ణయాలు,అంతర్గత ఫైళ్ల కదలికస్థానిక సంబంధాలువంటి అంశాల్లో మార్పులు రావచ్చన్న చర్చ వినిపిస్తోంది. గుట్ట డీఈఓ దోర్బల భాస్కర శర్మ ను వేములవాడకు ప్రభుత్వం బదిలీ చేసింది

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

ఆలేరు, మార్చి 30 ప్రభాత వార్త :

పటేల్ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్ గ్యార కుమారస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు తాసిల్దారు ఆంజనేయులు ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు సామాజిక న్యాయం సమాన హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యంజనేయ ప్రసాద్, ఆర్ఐ పూర్ణచంద్రరావు, ఏపీఓ నిర్మల కుమారి, హెచ్‌డబ్ల్యూఓ ఆనంద్, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

మోటకొండూర్, మార్చి 30, ప్రభాతవార్త:

పేద ప్రజలు నివాస ముంటున్న ఇళ్ల స్థలాలు,సాగు చేసుకుంటున్న భూములు పై ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. వ గతంలో సిపిఐ చేసిన అనేక పోరాటాల ఫలితంగా కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాయని గుర్తు చేశారు. , ప్రస్తుత ప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనల వల్ల పేదలు తమ ఇళ్లను అమ్ముకోవడానికి, కొనుగోలు చేయడానికి వీలు లేకుండా పోయిందని విమర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా పిల్లల పెళ్లిళ్ల సమయంలో ఇళ్లపై బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుండి రుణాలు పొందే అవకాశం లేకుండా నిషేధిత జాబితా లో చేర్చి పేదలను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏప్రిల్ 1 నుండి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బోల శీను, సిద్దయ్య, మ గాదగాని మాణిక్యం, ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, నరసింహ, మంచాల రాజమ్మ, బీరకాయల మల్లేష్, ఏనుగు వెంకట్ రెడ్డి, జివిలికపల్లి పాండు, ఎర్రోజి నాగచారి, సూర్యనారాయణ, ఎండి ఇసుబి, సుధగాని వెంకన్న, పల్లె శీను, చిన్నం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగుంటే అన్నింటిలో ముందుంటాం

యాదగిరిగుట్ట మార్చి 30 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. తమ ఆరోగ్యం బాగా చూసుకోవాలని ఆరోగ్యం బాగుంటే అన్నింటిలో ముందుంటామని వైద్యులు ప్రజలకు ఆరోగ్య సమస్యల పట్ల అవగాహనను ఏర్పరిచారు. ఆరుగురు వైద్య నిపుణుల పాల్గొన్నారు. జనరల్ ఫిజీషియన్ చిన్న పిల్లల డాక్టర్, కంటి డాక్టరు, దంత వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు,ఎముకల వైద్యులు, పాల్గొన్నారు. ప్రజలు వారికి కావలసిన వైద్య పరీక్ష నిర్వహించి హెల్త్ సమస్యలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్ అందరూ పాల్గొన్నారు. సుమారు 200 మంది ప్రజలు హెల్త్ చెకప్ చేయించుకొని మందులు ఉచితంగా పొందారు , స్త్రీలు ఎక్కువగా ఆరోగ్య సమస్యలతో వచ్చారు. ఈ క్యాంపు లో డాక్టర్ యశోద , 2. డాక్టర్.నీతు జనరల్ ఫిజీషియన్,3. డాక్టర్. శ్రీజ ఎముకల డాక్టర్,4. డాక్టర్. రాశి స్త్రీ వైద్య నిపుణులు 5. డాక్టర్. నబీలా కంటి డాక్టర్ 6. డాక్టర్. శ్వేత చిన్నపిల్లల వైద్య నిపుణులు,7. డాక్టర్. సునాంగలి,దంత వైద్య నిపుణులు,డాక్టర్. పావని మెడికల్ ఆఫీసర్, డాక్టర్. హరీష్, డాక్టర్ అనిత వెంకటయ్య హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్స్, సిస్టర్స్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

ఆలేరు, మార్చి 30 ప్రభాతవార్త :



ఆలేరును వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన "చలో అసెంబ్లీ" కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని కమిటీ తీవ్రంగా ఖండించింది. అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. అయితే స్థానిక పోలీసులు కమిటీ సభ్యులను ముందస్తుగా అరెస్ట్ చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అరెస్టులు చేసినా భయపడేది లేదని, ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా సాధించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య 100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ విషయంపై హామీ ఇచ్చినట్లు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదని విమర్శించారు. ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరిని ఈ సందర్భంగా ఖండించారు. ఇప్పటికైనా ఆలేరు ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రెవెన్యూ డివిజన్‌పై అధికారిక ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య భవన్ వద్ద జరిగిన ఈ సమావేశంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కోకన్వీనర్లు చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, బడుగు జాంగిర్, పుట్ట మల్లేష్, ఉప్పలయ్య, కామిటికారి అశోక్, జూకంటి పాల్, నమిలే అంజిబాబు, ఎలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కుల భవనం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలి.

. ఆలేరు మార్చి 30,ప్రభాతవార్త :



కుమ్మరి వృత్తిద్వార్లకు కుల భవనం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ అన్నారు సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇప్పటివరకు కుమ్మరి కులానికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి కుల భవనం లేదా స్థలం కేటాయించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కుమ్మరి కులాన్ని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఉన్న ఖాళీ ప్రభుత్వ భూమిని తక్షణమే గుర్తించి, కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ భవనం ద్వారా వృత్తిదారులకు శిక్షణ కార్యక్రమాలు, వృద్ధులకు సమావేశ స్థలం, యువతకు అవగాహన ఉపాధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, కొరుటూరి బాలరాజు,కొరుటూరి నరసింహులు, కొరుటూరి సతీష్, శారాజీపేట గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం రవీందర్, మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు కోరుటూరి సిద్ధులు, తేరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్టికల్ సోప్ ఫీట్ పనుల ప్రారంభం

తుర్కపల్లి ,మార్చి 30 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో సోమవారం వర్టికల్ సోప్ ఫిట్ పనులను గ్రామ సర్పంచ్ బులి వీరన్న ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ బి ఎం నిధులు 90 వేల రూపాయలతో ఇట్టి పనులను నిర్మిస్తున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెబోయిన ప్రేమలత సాయి మల్లేష్ ,పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, వార్డు సభ్యులు శారద, భాస్కర్, వెంకటేష్ ,లలిత, రాజు, కారోబర్ కే .శ్రీశైలం పాల్గొన్నారు

## చిలుకూరులో పౌర హక్కుల దినోత్సవం



చిలుకూరు మార్చి 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో జై జై నగర్ కాలనీ లో సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ, ప్రజలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ ఐ శ్వేత జిపిఓ కవిత, గ్రామ కార్యదర్శి షర్ఫుద్దీన్, వార్డు సభ్యులు కందుకూరి స్వప్న, నూక పాండు సతీష్, మాజీ వార్డు సభ్యులు సిద్దెల పిచ్చయ్య, గజ్జి ఉపేందర్, బోయిళ్ళ శోభన్, కందాల లచ్చయ్య, కందుకూరి నాగేశ్వరరావు, కాంపాటి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం లో ఏకాదశ రుద్రాభిషేకం

యాదగిరిగుట్ట మార్చ్ 30, (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నారసింహ స్వామి దేవస్థానం లోని శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామీ దేవస్థానం లో స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం ను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి వారికి పంచా మృతాలు, విభూతి తో అభి షేకం ను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం స్వామి వారికి వివిధ రకాల పుష్ప మాలిక లతో శోభాయ మానంగా అలంకారం చేశారు.అలాగే స్వామి వారి శివ అష్టోతరాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన పురోహితులు సత్య నారాయణ శర్మ, నాగరాజు శర్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి



తుర్కపల్లి ,మార్చి 30 ప్రభాతవార్త

గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలో మిషన్ భగీరథ కార్యాలయంలో డిఈ స్వాతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి రావలసిన మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్ట బాలకృష్ణ, వార్డు సభ్యులు గుంటి రాజు ,ధ్యాన బోయిన నవీన్, కొడాలి పావని, ధ్యాన బోయిన రాణి పాల్గొన్నారు

## వార్డు సభ్యుల శిక్షణ తరగతులు వాయిదా

రాజాపేట మార్చి 30 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని రెండవ బ్యాచ్ వార్డ్ సభ్యుల శిక్షణ తరగతులు వాయిదా పడినట్లు ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్ లు సోమవారం తెలిపారు. ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభం కావాల్సిన రెండవ బ్యాచ్ 102 మంది వార్డు సభ్యుల శిక్షణ ఏప్రిల్ నాలుగవ తేదీ నుండి పదవ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ విషయాన్ని వార్డు సభ్యులు గమనించాలని కోరారు.

## ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి

**: నారీ ఐలయ్య డిమాండ్**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 30** నార్కట్‌పల్లి మండలంలోని లింగోటం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య, కార్మికుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టప్రకారం పనిచేసిన కూలీలకు వారానికి ఒకసారి చెల్లింపులు జరగాల్సి ఉన్నప్పటికీ, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకాలంలో బిల్లులు రావడం లేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడం వల్లే వేతనాలు పెండింగ్‌లో పడుతున్నాయని, దీని కారణంగా వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పని చేసే చోట ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఫోటోలు తీయాల్సిన విధానం వల్ల నెట్ సమస్యల కారణంగా హాజరు నమోదు కాకపోవడం జరుగుతుందని, దీని వల్ల కూలీలు నష్టపోతున్నారని చెప్పారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు ఇవ్వాలనే విధానాన్ని వ్యతిరేకిస్తూ, పేద రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపవద్దని అన్నారు. గతంలో ఉన్న విధంగా కేంద్రమే పూర్తి నిధులు ఇవ్వాలని కోరారు. పనిచేసే ప్రదేశాల్లో నీడ, తాగునీరు, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, వెంటనే ఇవి అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా తీసుకొచ్చిన కొత్త బిల్లులను రద్దు చేయాలని, ఇందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కార్యదర్శి దండు నాగరాజు, గ్రామ అధ్యక్షురాలు మంగ దొడ్ల పద్మమ్మ, ఉపాధ్యక్షురాలు కుంభగోని అండమ్మ, కార్యదర్శి డెంకెల పద్మ, సహాయ కార్యదర్శి సత్తయ్య, కోశాధికారి మేడబోయిన లింగయ్యతో పాటు గ్రామ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసిత భారత్ యువ పార్లమెంట్ -2026లో రామావత్ మధు ప్రతిభ



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 30** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగానికి చెందిన ఎం.ఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థి రామావత్ మధు, వికసిత భారత్ యువ పార్లమెంట్ -2026 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి గర్వ కారణంగా నిలిచారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మై భారత్" వేదికపై ఈ జాతీయ స్థాయి యువ నాయకత్వ కార్యక్రమం జరుగుతోంది. నాగార్జున డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన మధు, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించి పార్లమెంటరీ చర్చల్లో విజయవంతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా "యూనియన్ బడ్జెట్ 2026: వికసిత భారత్ 2047 దిశగా భారత యువత పథాన్ని బలోపేతం చేయడం"పై చర్చ జరిగింది. యువత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, విద్యా బడ్జెట్, ఆవిష్కరణలకు కేటాయింపులు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు సాగాయి. మార్చి 28, 29 తేదీలలో హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణలో ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా. మారాం వెంకటరమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆనంద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు మధును అభినందించారు. భవిష్యత్తులో ఇలానే ముందుకు సాగుతూ విశ్వవిద్యాలయానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అక్రమ రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 201లోని సుమారు 102 ఎకరాల శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయ, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ భూములు అన్యాక్రాంతమవుతోందని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. గత నవంబరులో నల్గొండ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ద్వారా పూర్తి స్థాయి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించినప్పటికీ, కంచె ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. గత వారం రోజులుగా భారీ యంత్రాలతో గుట్టలను చదును చేస్తూ, రైతులు ఉపయోగించే మార్గాన్ని సుమారు 100 అడుగుల వెడల్పుతో విస్తరించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని కలెక్టర్ కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రెండు రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని ఆర్డీవోను ఆదేశించడంతో పాటు, అక్రమంగా పనిచేస్తున్న యంత్రాలు మరియు వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఏర్పుల దామోదర్, వార్డు సభ్యులు ఆవుల రాము యాదవ్, జిల్లా ప్రశాంత్, మర్రి హరీష్ రెడ్డి, మాచర్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం, సుంకరి లింగయ్య వర్ధంతి వేడుకలు

**వృద్ధులకు అన్నదానంతో పాటు బట్టలు, దుప్పట్లు పంచిన సుంకరి**





**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, గీత పనివారల సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని హైదరాబాద్‌లోని హయత్‌నగర్ లోని దయ వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మభిక్షం గౌడ్ చిత్రపటానికి సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేశ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు సొసైటీలు ఏర్పాటు చేసి గీత కార్మికులకు టీఎఫ్‌టీ లైసెన్సులు, వృద్ధులకు పెన్షన్, మన పెంపకానికి భూముల కోసం పోరాడిన మహానీయుడని, గీత వృత్తిదారుల కోసం తెలంగాణ గీత పని వారాల సంఘం స్థాపించిన నాయకుడు అని కొనియాడారు. తుది శ్వాస ఉన్నంత వరకు గీత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసమే పోరాడిన మహానాయకుడు ధర్మపురిషం వారి ఆశయ సాధనకోసం కల్లుగీత కార్మికులు అందరూ కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన పోరాట బాటలోని నడవాలని పిలుపునిచ్చారు. నిజాం సర్కారుకు వ్యతిరేకంగా ప్రజల మద్దతుతో పోరాడి హక్కుల సాధనకు చేసిన పోరాట పటిమను గుర్తుచేశారు. ఆయన సేవలు ప్రజల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. అనంతరం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి లింగయ్య గౌడ్ వర్ధంతిని ఆయన కుమారుడు సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు మానస, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘబంధంలో అక్రమాలపై విచారణ చేయాలని సర్పంచ్, ఏపిఎం సిసిల నిర్బంధం

కట్టంగూర్ మార్చి 30, ప్రభాతవార్త





మండలంలోని చెరువు అనరం గ్రామంలోని సంఘ బంధంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంఘ బంధం సభ్యులు మండల ఏపిఎం రాములు సర్పంచ్ చిలుముల సైదులు వెలుగు సిసి ప్రసాద్ లను సోమవారం సాయంత్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. ఈ సందర్భంగా సంఘబంధం 2 అధ్యక్షురాలు గద్దపాటి రేణుక మాట్లాడుతూ తాను అధ్యక్షురాలు అయి ఏడాది గడుస్తున్న తమ సంఘం వివికే చేగోని నాగమణి సంఘం యొక్క లెక్కలు చూపించకుండా దాటవేస్తుందని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో, సంఘం యొక్క డిపాజిట్లలో అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు ఇదే విషయంపై కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన పై అధికారులు మొక్కుబడిగా వచ్చి విచారణ చేస్తున్నామని చెప్పి వాయిదాలు వేస్తున్నారన్నారు. గతంలో మూడు వాయిదాలు వేశారని రికార్డులు తేకపోవడంతో ఈరోజు వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. అధికారులు ఉదయం విచారణకు వస్తామని చెప్పి సాయంత్రం వరకు రాకపోవడంతో ఆగ్రహించిన మహిళలు విచారణకు వచ్చిన ఏపిఎం, సీసీల తో పాటు సర్పంచును గ్రామపంచాయతీలో మూడు గంటల పాటు నిర్బంధించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళా సంఘాల సభ్యులకు సర్దిచెప్పి వారిని విడిపించారు. వారం రోజుల్లో విచారణ చేసి నివేదిక పై అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారు.

## నేడు మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఈనెల 31న నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యా లయంలో ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 1 గంటల వరకు సమావేశం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.

# మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**భువనగిరి రూరల్ మార్చి 30 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన సమస్యలపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి ఆధ్వర్యంలో 2026 27 బడ్జెట్ పై అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ భాస్కరరావు, స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తూ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ పన్నులు పూర్తిస్థాయిలో వసూలు చేసి ఆదాయ వనరులు పెంచుతూ, అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఎజెండా లోని 11 అంశాలపై చర్చించి ఆమోదింప చేశారు. 2026 27 బడ్జెట్ యొక్క



అంచనాల అంశాలను వివరిస్తూ 55.73 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. అనంతరం కౌన్సిలర్లు వార్డుల సమస్యలను లేవనెత్తారు. చైర్మన్ మాట్లాడుతూ వార్డుల వారీగా సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

# 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న 2 వేల ఇండ్లను సరి చేయాలి

**భువనగిరి రూరల్ మార్చి 30 ప్రభాతవార్త**

:పట్టణ ప్రజల సమస్యలపై ప్రతి నేల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని, 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న 2వేల కుటుంబాలను నిషేధిత జీవో నుండి తొలగించి పట్టణంలోని పేద ప్రజలకు న్యాయం చేయాలని కౌన్సిలర్లు బర్రె పూజిత, జాలిగం విగ్నేష్, జంగిటి వినోద్, బొంతల నర్సింగరావు, ఆసం అమర్నాథ్ ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన బడ్జెట్ సమావేశంలో భాగంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రతినెల నిర్వహించుకోవలసి ఉండగా మున్సిపల్ అధికారులు మున్సిపల్ చైర్మన్ ను, పాలకవర్గాన్ని తప్పుద్రోవ పట్టించి జాప్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని అత్యవసర సమస్యలపై కౌన్సిల్లో చర్చించి పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికి కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించుటకు 40 రోజులకు పైగా సమయం తీసుకున్నారని మండిపడ్డారు.ఇలాంటి సంఘటనలు



పునరావృతం కాకుండా అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటీవల మెప్మాలో మహిళా సంఘాల నిధులు గోల్మాల్ విషయంలో అధికారులు కఠినంగా, పారదర్శకంగా వ్యవహరించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు పట్టణ మహిళలందరికీ భరోసా కల్పించాలని. దారిమళ్లిన నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు

# ఇంటి పన్నుల వసూళ్లలో 84 శాతం

**ముందు వరసలో పోచంపల్లి , బీబీనగర్ అట్టడుగు స్థానం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లాలో గ్రామ పంచాయతీల హౌస్ ట్యాక్స్ వసూళ్లలో తీవ్ర అసమానతలు వెలుగుచూశాయి. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డీసీబీ (డిమాండ్ కలెక్షన్ బ్యాలెన్స్) వివరాల ప్రకారం మొత్తం 427 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.17.23 కోట్ల డిమాండ్ నమోదు కాగా, అందులో రూ.14.51 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దీంతో వసూళ్ల శాతం 84కు పరిమితమైంది. ఇంకా 2.72 కోట్ల మేరబకాయిలుకొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.మండలాల వారీగా పరిశీలిస్తే పోచంపల్లి మండలం 93 శాతం వసూళ్లతో అగ్రస్థానంలో నిలవగా, గుండాల, ఆత్మకూర్ (ఎం) మండలాలు 90 శాతం వసూళ్లతో తరువాతి స్థానాల్లో నిలిచాయి. రాజపేట (89 శాతం), రామన్నపేట (88 శాతం) మండలాలు కూడా మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. మోట్కొండూర్ (87శాతం), చౌటుప్పల్ (86శాతం), యాదగిరిగుట్ట (85శాతం), వలిగొండ, భువనగిరి, ఆలేరు మండలాలు 84 శాతం వసూళ్లతో సగటు స్థాయిలో కొనసాగుతున్నాయి.ఇక నారాయణపూర్, మోత్కూర్, బొమ్మలరామారం, అడ్డగూడూరు మండలాలు 83 శాతం వసూళ్లతో వెనుకబడ్డాయి. ఎం. తుర్కపల్లి మండలం 81 శాతంతో మరింత దిగజారగా, బీబీనగర్ మండలం కేవలం 76 శాతం వసూళ్లతో జిల్లాలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఆ మండలంలో బకాయిలు భారీగా పేరుకుపోవడం అధికార వర్గాల్లో ఆందోళనకు దారితీసింది.జిల్లా మొత్తం మీద పాత బకాయిలు ఇంకా అధికంగా ఉండటం, ప్రస్తుత వసూళ్లలో ఆశించిన స్థాయి పురోగతి కనిపించకపోవడం గమనించదగ్గ విషయం. ముఖ్యంగా చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్ మండలాల్లో డిమాండ్‌తో పాటు బకాయిలు కూడా అధికంగా ఉండటం స్పష్టమైంది. కొన్ని ప్రాంతాల్లో పన్ను వసూళ్లపై నిరక్ష  ్యం కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీలకు హౌస్ ట్యాక్స్ ప్రధాన ఆదాయ వనరు కావడంతో వసూళ్ల తగ్గిపోవడం అభివృద్ధి పనులపై ప్రభావం చూపే అవకాశముంది. పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక సేవలు దెబ్బతినే పరిస్థితి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రైవ్‌లు నిర్వహించడం, పన్ను చెల్లింపులపై అవగాహన పెంచడం, బకాయిదారులపై చర్యలు తీసుకోవడం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు .మెరుగైన పనితీరు కనబరుస్తున్న మండలాలను ఆదర్శంగా తీసుకుని మిగతా మండలాలు చర్యలు తీసుకుంటేనే పూర్తి స్థాయి వసూళ్లు సాధ్యమవుతాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## మా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మోత్కూర్, మార్చి 30 ప్రభాతవార్త;**



ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆశా కార్యకర్తల సంఘం మోత్కూర్ మండల అధ్యక్షురాలు బి. ఎల్లమ్మ, ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం స్థానిక పీహెచ్‌సీలో గ్రామాల్లో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ఆరోగ్య సేవల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ, గతంలోలాగే ప్రతి నెల 1వ తేదీన వేతనాలను క్రమంగా చెల్లించాలని, ఎన్నికల మానిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ.18,000 ఫిక్స్డ్ వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు విధి నిర్వహణలో మరణించిన ఆశాల కుటుంబాలకు రూ.50,000 తక్షణ ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వారానికి ఒక రోజు తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశా కార్యకర్తలకు కూడా వర్తింపజేయాలని అన్నారు. ఒక్కో ఆశా కార్యకర్త 5,000 నుంచి 10,000 మంది జనాభాకు సేవలు అందిస్తున్న నేపథ్యంలో కొత్త నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు (లెప్రసీ, ఫైలేరియా, డయేరియా, ఎన్ డి డి వంటి కార్యక్రమాలు) కోసం అదనపు పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల విధులు, ఈ గ్రామ్ వంటి అదనపు బాధ్యతలకు ప్రత్యేక భత్యం ఇవ్వాలని, అర్హత కలిగిన ఆశాలకు ఏఎన్ఎం జీఎన్ఎమ్, పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసే అవకాశముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు కే. లలిత, బి. కరుణ, పి. నవ్య, బి. రేణుక, ఎస్. మల్లమ్మ, పి. కవిత, ఎస్.కె. ఫాతిమా, పి. ఉష, ఎస్కే రహీంబి పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు విస్తృత సన్నాహాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు తెలియజేసిన సలహాలు, సూచనలను అధికారులు స్వీకరించారు. అనంతరం ముఖ్య అతిథిగా మాట్లాడిన అదనపు కలెక్టర్, ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతులను పండుగ వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న జ్యోతిబా పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారుకుల భేదాలు లేకుండా అన్ని వర్గాల నాయకులు, ప్రజలు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి సాహితీ, భువనగిరి డీఎస్పీ రవీందర్, ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, వివిధ సంఘాల నాయకులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జనగణన2027 ఇండ్ల గణనను సమర్థవంతంగా నిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం వంటి అంశాలపై సమీక్షి  ంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో అమలు చేయాలని, సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ విధానంలో గణన చేపట్టాలని సూచించారు. దేశంలో తొలిసారిగా జనగణన పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించబడుతున్నదని, మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు చేయాల్సి ఉంటుందని, ముందస్తు సన్నాహక చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు.యాప్ వినియోగంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, సుమారు 300 ఇళ్లు లేదా 750800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్‌కు హౌస్ లిస్టింగ్ బ్లాక్ కేటాయించి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించేలా చూడాలని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో జనగణన2027 మొదటి విడతలో ఇండ్ల గణన ప్రక్రియను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన పూర్తి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జయమ్మ, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు



## దళిత బంధు నిధుల విడుదలలో ఆలస్యం

**యాదాద్రి భువనగిరి, జిల్లా బ్యూరో)** ప్రభాతవార్త:

జిల్లాలో దళిత బంధు రెండో విడత నిధుల విడుదలలో తీవ్ర ఆలస్యం చోటుచేసుకోవడంతో అడ్డగుడూర్, మోత్కూర్ మండలాల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భాగంగా నిధులు జమ అయినప్పటికీ, మిగతా మొత్తం రెండున్నరేళ్లుగా నిలిచిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్‌లకు లబ్ధిదారులు వినతిపత్రం సమర్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రెండో విడత కింద 254 మంది లబ్ధిదారులకు రూ.3 లక్షలు చొప్పున జమ చేసినప్పటికీ, ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో మిగతా నిధుల విడుదల ఆగిపోయిందని వివరించారు. ఈ సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆధార్ ఆధారంగా దళిత బంధు లబ్ధిదారులుగా నమోదు చేయబడిన



కారణంగా ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందన్నారు. ఇతర నియోజకవర్గాల్లో నిధుల విడుదల కొనసాగుతుండగా తుంగతుర్తి నియోజకవర్గాన్ని నిరక్ష ్యల్లి చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేసి యూనిట్ల కేటాయింపు చేపట్టి మిగిలిన నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అడ్డగుడూర్, మోత్కూర్ మండలాలకు చెందిన దళిత బంధు రెండో విడత లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా గట్టు మైసమ్మ జాతర

**భక్తులకు నీళ్ల పులిహోర అందించిన ఏపీ ఎక్స్ప్రెస్ యాజమాన్యం.**

**ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్ఐ: బుగ్గ శ్రీశైలం**

**బొమ్మలరామారం మర్చి 30 ప్రభాతవార్త:**



భక్తులకు కొంగుబంగారంగా కొలిచే గట్టు మైసమ్మ జాతర సోమవారం ఘనంగా దేవస్థాన చైర్మన్ రాంపల్లి వెంకటేష్ గౌడ్. డైరెక్టర్లు మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ అక్క ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ మరియు వార్డ్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గణపతి పూజ అమ్మవారి అలంకరణ పుణ్యవచనం చేసి జాతర ప్రారంభించారు ప్రతి ఇంటి నుంచి బోనం సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అంగరంగ వైభవంగా జరిగిన అమ్మవారి జాతర వేలాదిమంది భక్తులతో అమ్మవారి నామస్మరణ మారు మోగింది మేడ్చల్ సంగారెడ్డి మెదక్ యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి అమ్మవారి భక్తులు వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు... భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ పనికిష్టమైన ఏర్పాట్లు చేసింది.

**అమ్మవారికి పులిహోర మంచినీళ్ల అందించిన ఏపీ ఎక్స్ప్రెస్:**

మైసమ్మ జాతర సందర్భంగా ప్రతి సంవత్స రం వచ్చే భక్తులకు ప్రసాదం అందజేయాలని సంకల్పంతో ఏపీ ఎక్స్ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ అయి లేని వెంకటేశ్వర్ రెడ్డి భక్తులకు పులిహోర మరియు మంచినీళ్ల సదుపాయం కల్పించారు...

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు:**

గట్టు మైసమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని సునీత రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆలేరు. మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి. రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి. బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కాసం వెంకటేశ్వర్లు. రిజినేస్ ఎక్స్లోసివ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐలని ఇంద్రసేనారెడ్డి. ఏపీ ఎక్స్ప్రెస్ అధినేత ఐలని వెంకటేశ్వర్ రెడ్డి. స్థానిక ఎంపీడీవో కల్పన మరియు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు..

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన**

ఎస్ఐ బుగ్గ శ్రీశైలం కొంగు బంగారం గా కొలిచే దట్టు మైసమ్మ జాతరలో స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా జాతరలో భద్రత నిర్వహించారు ఇద్దరు ఏసేలు నలుగురు హెడ్ కానిస్టేబులు 26 మంది కానిస్టేబుల్ తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు... .

## ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో చేనేత సహకారం సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ఖరారు మరియు ఎన్నికల ప్రతిపాదనలు సమర్పణకు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర సహకార ఎన్నికల ప్రాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం మొత్తం ప్రక్రియను 33 రోజుల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు జిల్లా చేనేత ,జౌళి శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 4 నుంచి 13 వరకు డిఫాల్టర్ల జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తూ బకాయిల చెల్లింపుల కోసం నోటీసులు జారీ చేస్తారని, అనంతరం ఏప్రిల్ 15 నుంచి 17 వరకు ఓటర్ల జాబితా తయారీ చేపడతారని, ఏప్రిల్ 18 నుంచి 25 వరకు ఓటర్ల జాబితాను సంఘం నోటీసు బోర్డుపై ప్రదర్శించి అభ్యంతరాలను ఆహ్వానిస్తారని ఆయన తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను ఏప్రిల్ 27 నుంచి 29 వరకు పరిశీలించి అవసరమైన సవరణలు చేస్తారని, ఏప్రిల్ 30 నుంచి మే 1 వరకు జాబితాను జిల్లా రిజిస్ట్రార్‌కు సమర్పిస్తారు. మే 2 నుంచి 5 వరకు అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో జాబితా పరిశీలన జరుగుతుంది. మే 6 నుంచి 8 వరకు మళ్లీ జాబితాను ప్రదర్శించి అభ్యంతరాలు కోరతారు. మే 11 నుంచి 12 వరకు అభ్యంతరాలను పరిష్కరించి తుది జాబితాను సిద్ధం చేసి ఆమోదం పొందిన తర్వాత సంబంధిత సహకార సంఘాలకు పంపిస్తారు. చివరిగా మే 13 నుంచి 15 వరకు ఎన్నికల ప్రతిపాదనలు, ఓటర్ల జాబితా , ఫీజుతో కలిసి రాష్ట్ర సహకార ఎన్నికల ప్రాధికార సంస్థకు సమర్పించనున్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమయపాలనతో పూర్తవుతుందని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి తెలిపారు

## కనీస వేతనాలు చెల్లించాలని విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా



**భువనగిరి రూరల్ మార్చి 30 ప్రభాతవార్త**

జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని భువనగిరి విద్యుత్తు డివిజన్ కార్యాలయం ముందు సోమవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, డివిజన్ కమిటీ చైర్మన్ ఇంజ మహేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎస్పీడీసీఎల్ కంపెనీ కో చైర్మన్ బొక్క పాండరీ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, మిగిలిపోయిన అన్మాండ్ కార్మికులు, సొసైటీ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని, పిసు రేటు కార్మికులు ప్రవేట్ కలెక్షన్ ఏజెంట్లు, మీటర్ రీడర్లు, పి ఏ ఏ, ఎస్పీఎం కార్మికులు, హమాలీ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని అలాగే 2026 పి ఆర్ సి కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి శీలంకోటి రాజు, భువనగిరి డివిజన్ కో చైర్మన్ ఎడ్ల వెంకటేశు, సాగిన రమేష్, దాతరపు భాస్కర్, వైస్ చైర్మన్ బొట్ల నర్సింగరావు, బండ రవి, కోశాధికారి హేమలత, మహిళ ప్రతినిధి మహేశ్వరి, కార్యనిర్వాహక కార్యదర్శి అమరేందర్, ఈదయ్య, బాలకృష్ణ సంయుక్త కార్యదర్శి భాస్కర్, శోభన్ బాబు, మల్లేష్, పి ఏ ఏ వాసు, విజయలక్ష్మి ్మ, కార్మిక నాయకులు పాల్గొన్నారు

## అనాథ వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసిన టిడిపి నాయకులు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 30:**



నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో కట్ల సాయి అనే యువకుడు బాల్యంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ప్రమాదవశాత్తు తన కంటి చూపును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతుండడం చూసి మనసు చలించిపోయి అడగకముందే నేనున్నానంటూ ముందుకొచ్చి కట్ల సాయికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ్ర డైరెక్టర్ ఉడుతూరి నర్సిరెడ్డి. మెరుగైన వైద్యం కొరకు నా వంతు సహకారంగా టిడిపి పార్టీ నుంచి లెటర్ ప్యాడ్ ఇప్పించి తన ఆరోగ్యం కుదుటపడే వరకు నా సహకారం ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు. వీరి వెంట పాతనబోయిన సురేష్, కర్ణరమణారెడ్డి, కట్ల రామంజి, తదితరులు ఉన్నారు

## గురుకుల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

**అడ్డగూడూరు, మార్చి 30 (ప్రభాత వార్త)**

":ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా అడ్డగూడూరు గురుకుల పాఠశాలలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, జిల్లా రోగనిరోధక అధికారి డాక్టర్ రామకృష్ణ, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ జి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరంలో పీడియాట్రీషియన్ డాక్టర్ నవీన్ సింగ్, డెంటల్ డాక్టర్ గాంధీ, ఆఫ్తల్మాలజిస్ట్ డాక్టర్ స్వప్న, గైనకాలజిస్ట్ డాక్టర్ సుప్రియ పాల్గొని విద్యార్థులను పరీక్షి ంచారు. ఫార్మసీ ఆఫీసర్ కళ్యాణి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు కార్డియోపల్మనరీ రిససిటేషన్ ట్రైనింగ్ అందించడంతో పాటు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, వైద్య అధికారి భార్గవి సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక

**నిడమానూరు ప్రభాత వార్త మార్చి 30**





నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నికల్లో అధ్యక్షులుగా ముప్వా అరుణ్ కుమార్, కార్యదర్శిగా పెద్ద పోయిన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి పోకల వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎన్నికల అధికారి జి జనార్దన్ రెడ్డి తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బిఎస్ఎన్ రాజు, కత్తి స్వర్ణలత, మహిళ న్యాయ ప్రతినిధిగా ఆంగోతు లలిత జార్జీ రవికుమార్, డి వెంకన్న నాయక్ మేకల రవికుమార్ కార్యవర్గంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, మట్టయ్య, న్యాయవాదులుపాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నీ ఘనంగా నిర్వహించుకోవాలి.

**ఆత్మకూరు ఎం మార్చి 30 ప్రభాత వార్త.**

ఏప్రిల్ 2 నా మొగలులపై తిరుగుబాటు చేసిన తెలంగాణ వీరుడు హిందువుల రక్షకుడు తెలంగాణ చరిత్రలో అమరుడైన సర్దాయ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఊరు ఊరున వాడ వాడన ఘనంగా వర్ధంతి ని జరుపుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బి చంద్ర గౌడ్ తెలిపారు జమిందార్లపై దాడులు చేసి ధనాన్ని సేకరించి పేదలకు పంచారు ఔరంగజేబు కాలంలో ఆయన పోరాటం బాగా పెరిగిందని మొగల్ చరిత్రకారులకు ఖాసింఖాన్ తన గ్రంథం ముంతకల్ ఫుల్ గంధం పేరు నిలిచిందని అన్నారు

## పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు

**హలియా ప్రభాతవార్త**



మార్చి 30రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన ఏరైవ్ ఎలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్సై బండి సాయి ప్రశాంత్ లకు జిల్లా కలెక్టర్ ఏ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇరువురు అధికారులను వారు అభినందించారు.

# ఘనంగా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం





**నిడమనూరు ప్రభాతవార్త మార్చి 30**

నిడమనూరు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో స్వామి వారి వార్షికోత్సవ సందర్భంగా సోమవారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవము ఘనంగా జరిపించారు. ఆలయంలో వార్షికోత్సవ సందర్భంగా వేద పండితులు యజ్ఞచార్యులు, ప్రతాపురం మత్స్యగిరి స్వామి, వెట్టకటాచార్యులు ప్రభాత సేవ, ఎదుర్కోలు నిర్వహించారు. భక్తులు సీత రాముల కళ్యాణాన్ని తిలకించి, కన్నుల నిండా ఆనంద పర్యవసులైనారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరంమహా అన్నదానానికి భక్తులు పోటెత్తారు సాయంత్రం పల్లకిలో స్వామివారిని లైట్లతో అలంకరించి మేళ తాళాలతో కోలాటాలతో మహిళలు పురుషులు యువకులు డీజే డాన్సులతో భక్తి పాటలతో స్వామివారిని ఘనంగా ఊరేగింపు చేశారు. భక్తులు స్వామివారికి ఇంటి ముందల ఊరంతా టెంకాయలు కొడుతూ భక్తి పరవశ్యముతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్యా శ్రీనివాస్, జిల్లా డిసిసిబి మాజీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మే రెడ్డి వెంకట్ బాబు,మాజీ సర్పంచ్, మెరుగు మధు, బొల్లం బాలయ్య, విశ్వనాధుల రమేష్, మంగినపల్లి వెంకటయ్య, కోమటి వెంకన్న, కామ్మల శ్రీను, కృష్ణ చారి, పగిళ్ల శివ, ఇస్తారు రెడ్డి, ఉన్నం ఉష, సైదులు, నల్లబోతు వెంకటేశ్వర్లు ఐ. వెంకటేశ్వర్లు , పురుషోత్తం రెడ్డి, ఈశ్వర్, కోటి, దేవాలయకమిటీ సభ్యులు పార్టీలకతీతంగా అందరూ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ కు వినతి, సన్మానం

**చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ విప్ వీరేశం దృష్టికి తీసుకువెల్లి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. చేనేత సహకార సంఘాలపై ఉన్న రుణభారం, మార్కెటింగ్ సమస్యలు, కార్మికుల ఆర్థిక ఇబ్బందులు వంటి కీలక అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వీరేశం మాట్లాడుతూ చేనేత రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లుగా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ అందెల లింగం యాదవ్, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ధాన్యం నిల్వల సంక్షోభం

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లాలో ధాన్యం నిల్వల సమస్య తీవ్రమవుతూ రైస్ మిల్లింగ్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భారీ స్థాయి ధాన్యం, రాబోయే సీజన్‌లో మరింతగా పెరగనున్న నిల్వలతో పరిస్థితి నియంత్రణలో లేకుండా పోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ విడుదల చేసిన ప్రకటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అసోసియేషన్ వివరాల ప్రకారం, 202425 సంవత్సరానికి సంబంధించిన సుమారు 90 వేల టన్నుల సిఎంఆర్ ధాన్యం ఇప్పటికీ మిల్లుల్లోనే నిల్వగా ఉంది. ఈ ధాన్యం ప్రభుత్వ సంస్థల ద్వారా సమయానికి లిఫ్టింగ్ జరగకపోవడం వల్ల గోదాములు పూర్తిగా నిండిపోయాయి. నిల్వలు ఖాళీ కాకపోవడంతో మిల్లర్లు కొత్తగా వచ్చే ధాన్యాన్ని నిల్వ చేయలేని పరిస్థితిలో చిక్కుకుపోయారు. ఇక 202526 ఖరీఫ్ సీజన్‌లో మరో 2.50 లక్షల టన్నుల వరకు ధాన్యం జిల్లాకు వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఉన్న నిల్వలతో పోలిస్తే ఇది మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. దీంతో గోదాములపై ఒత్తిడి మరింత పెరగడంతో పాటు మిల్లింగ్ ప్రక్రియ పూర్తిగా స్థంభించే ప్రమాదం కనిపిస్తోంది. ప్రస్తుతం జిల్లాలో రా రైస్ నిల్వలు అధికంగా ఉండటం సమస్యను మరింత క్లిష్టతరం చేస్తోంది. మిల్లుల్లో ఉత్పత్తి అయిన బియ్యం నిల్వలు బయటకు తరలించకపోవడంతో కొత్తగా మిల్లింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా పోతోంది. ఫలితంగా మిల్లర్లు ధాన్యం స్వీకరణలో వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే రాబోయే 202526 రబీ సీజన్‌లో సిఎంఆర్ ప్రక్రియ పూర్తిగా ప్రభావితమయ్యే అవకాశముందని మిల్లర్లు హెచ్చరిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడం, మిల్లింగ్ ప్రక్రియ నిలిచిపోవడం వంటి పరిణామాలు రైతులపై ప్రత్యక్ష ప్రభావం చూపే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రైతులు తమ పంటను విక్రయించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా, నిల్వల సమస్య కారణంగా మిల్లర్లపై ఆర్థిక భారం కూడా పెరుగుతోంది. గోదాముల అద్దెలు, విద్యుత్ ఖర్చులు, కార్మికుల వేతనాలు, బ్యాంకు రుణాల వడ్డీలు పెరుగుతూ ఉండటంతో చిన్న, మధ్య తరహా మిల్లర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సరైన సమయంలో బియ్యం లిఫ్టింగ్ జరగకపోవడం వల్ల నగదు ప్రవాహం నిలిచిపోవడం, వ్యాపార కార్యకలాపాలు మందగించడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మిల్లర్లు కోరుతున్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ధాన్యం , బియ్యాన్ని వెంటనే లిఫ్ట్ చేయడం, గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, మిల్లింగ్ షెడ్యూల్‌ను స్పష్టంగా అమలు చేయడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం వంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిరక్ష  ్యం చేస్తే జిల్లాలో ధాన్యం నిర్వహణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా రైతులు, మిల్లర్లు ఇద్దరూ సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని అసోసియేషన్ హెచ్చరించింది. పరిస్థితి మరింత దిగజారకముందే ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంపై సోమవారం జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, ట్రెజరీ గౌరీ శెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అంగడి సంతను సందర్శించిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

**ఆత్మకూరు( ఎం ) మార్చి 30 ప్రభాతవార్త :**

అంగడి సంత అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు సంయుక్తంగా అంగడి సంతను సందర్శించారు. గత రెండు మూడు సంవత్సరాలుగా అంగడిలో క్రయవిక్రయాలు మందగించడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వ్యాపారులకు భరోసా కల్పిస్తూ, అంగడిని మళ్లీ పూర్వ వైభవానికి తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అంగడిని పునరుద్ధరించి, వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పరచాలని నాయకులు కోరారు. స్థానిక ప్రజలు, వ్యాపారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అంగడి అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశినాధ్, బండారి సత్యనారాయణ, కొమ్మరాజుల శ్రీను, వార్డ్ మెంబర్ గడ్డం సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, లోడి మహేష్, జెట్ట కిరణ్, బండ లింగస్వామి, లోడి ప్రదీప్, విక్రయదారులు బర్మా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను చెల్లించని డిస్కవరీ కంపెనీ సామాను జప్తు

**చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవా**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆస్తి పన్నులు చెల్లించకుండా బకాయి పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలోని డిస్కవరీ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2024 25, 202526 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా కంపెనీ గత రెండు సంవత్సరాలుగా రూ. 6,42,740 లు ఆస్తి పన్ను బకాయి పడటంతో సోమవారం మున్సిపల్ అధికారులు కంపెనీలోని ఫార్మేచర్ ను జప్తు చేసి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న భారీ బకాయిల వసూలు కోసం గౌరవ మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కఠిన చర్యలు చేపట్టారు. గతంలోనే కంపెనీ యాజమాన్యానికి పలుమార్లు రెడ్ నోటీసులు, షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో చట్టపరమైన జప్తు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని అధికారులు వివరించారు. నేడు ఆర్థిక సంవత్సరం చివరి రోజు కావడంతో, మొండి బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామిరెడ్డి స్వయంగా పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. వీరితో పాటు మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ సలీం, బిల్ కలెక్టర్ అంజయ్య, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. చేనేత రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ కు వినతి, సన్మానం చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ విప్ వీరేశం దృష్టికి తీసుకువెల్లి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. చేనేత సహకార సంఘాలపై ఉన్న రుణభారం, మార్కెటింగ్ సమస్యలు, కార్మికుల ఆర్థిక ఇబ్బందులు వంటి కీలక అంశాలను వివరించారు.

# రైతు బజార్లో దేవాలయల పునర్నిర్మాణానికి భూమి పూజ

**భువనగిరి రూరల్ మార్చి 30 ప్రభాతవార్త**



భువనగిరి మున్సిపల్ పట్టణంలోని రైతు బజార్ లో పునర్నిర్మాణం చేపట్టనున్న రే ణుక ఎల్లమ్మ, బంగారు మైసమ్మ దేవాలయల నిర్మాణానికి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు,మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాల ఏర్పాటుతో పాటు, మన పూర్వీకుల ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా దేవాలయాల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తు న్నదని అన్నారు. బస్వాపురం ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి కాలువ అభివృద్ధి పనులు పూర్తి చేసి రైతులకు దీర్ఘకాల ప్రయోజనాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కాలువలకు మోక్షం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాడూరి నరసింహ,రంగ క్రిస్టయ్య,చిన్నం శ్రీను,రైతు బజార్ సంఘం అధ్యక్షలు యట్టా నాగరాజు,ఎస్టేట్ అఫీసిసర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు